ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -52 పేజీలు - 08 వెల - 06/-
మంగళవారం 3 జూన్ 2025

# పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

## 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం

## మానవీయ కోణంలో కొల్లేరు సమస్యల పరిష్కారం

- కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మందికి సమస్యలు
- ఉప్పటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉంది
- పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ
- కొల్లేరుపై సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు






**అమరావతి జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ- గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ఎ÷-లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. మిగతాది 2లో...

# వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)**



అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు- అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు ముందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా మిగతాది 2లో...



# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

- ఢిల్లీ జోన్ రజిత్ గుప్తాకు దేశంలో మొదటి ర్యాంక్
- రజిత్‌కు 360కి 332 మార్కులు
- అమ్మాయిల్లో ఖరగ్‌పూర్ జోన్ దేవదత్తా మాఝీకి 16వ ర్యాంక్
- పరీక్షకు హాజరైన 1,80,422 మందిలో 54,378 మంది క్వాలిఫై
- మే 18న రెండు పేపర్లలో పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)** దేశంలోని ప్రఖ్యాత ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లలో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాలు ఈరోజు, జూన్ 2, 2025న విడుదలయ్యాయి. ఈ ఏడాది పరీక్షల నిర్వహణ బాధ్యతను ఐఐటీ కాన్పూర్ చేపట్టింది. దేశవ్యాప్తంగా అత్యంత పోటీ ఉండే ఈ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు లక్షల మంది విద్యార్థులు పోటీ పడ్డారు.ఈ ఏడాది మే 18న రెండు పేపర్లలో జరిగిన ఈ పరీక్షకు మొత్తం 1,80,422 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 54,378 మంది అభ్యర్థులు మిగతాది 2లో...

# తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు

- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచం లోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్య మైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్ల డించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించు కున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే మిగతాది 2లో...


2లో

## దశాబద్దాల అనుభం ఏమైంది బాబూ

### కూటమి ఏడాది పాలనపై జగన్


2లో

## భూకేటాయింపులపై ఆరోపణలు రుజువు చేయండి

- వైకాపా నేత జగన్‌కు లోకేశ్ సవాల్

# 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

## - 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్

**హైదరాబాద్, జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్న ట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వ రం కమిషన్ అంగీకరించింది.



# స్కూళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

- 12 నుంచి 41వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో అమలు
- మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**విజయవాడ జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)** పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికా హార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ వెల్లడించారుమిగతాది 2లో...




# టెక్నాలజీ వినియోగంతో నేరాల నియంత్రణ

- సత్యనారాయణపురం మోడల్ స్టేషన్ ప్రారంభం
- సర్వ హంగులతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి


2లో

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888
మంగళవారం 3 జూన్ 2025

# పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

**(మొదటి పేజి తరువాయి)**

రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలని చంద్రబాబు అన్నారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలని ఆదేశించారు. బస్టాండు, రోడ్ల పక్కన, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ట్రీ- గార్డులతో మొక్కలు నాటాలని సూచించారు.

# వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

**(మొదటి పేజీ తరువాయి)**

పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయి విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగింద న్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.

# దశాబద్దాల అనుభం ఏమైంది బాబూ

గుంటూరు **జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)**

చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. రాజకీయానుభవంతో పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నానని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ, ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?. కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది. ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడే లేదు. మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్, మోస్పి గణాంకాలే చెబుతున్నాయని అంటూ ఒక పోస్ట్ చేశారు.

# భూకేటాయింపులపై ఆరోపణలు రుజువు చేయండి

## • వైకాపా నేత జగన్‌కు లోకేశ్ సవాల్

**అమరావతి, జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంత్రి లోకేశ్ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ ఎక్స్‌లో సవాల్ విసిరారు. వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ - 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డి గారు

# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

అర్హత సాధించినట్లు ఐఐటీ కాన్పూర్ ప్రకటించింది. ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన రజిత్ గుప్తా కామన్ ర్యాంక్ లిస్ట్ (సీఆర్ఎల్)లో మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. రజిత్ మొత్తం 360 మార్కులకు గాను 332 మార్కులు సాధించి సత్తా చాటారు.అమ్మాయిల విభాగంలో ఐఐటీ ఖరగ్‌పూర్ జోన్‌కు చెందిన దేవదత్తా మాఝీ ప్రథమ స్థానంలో నిలిచారు. ఆమె 312 మార్కులతో సీఆర్ఎల్‌లో 16వ ర్యాంకును దక్కించుకున్నారు. వీరితో పాటు వివిధ కేటగిరీలలో కూడా టాపర్లు తమ ప్రతిభను కనబరిచారు.

-రజిత్ గుప్తా %-% 332 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)
-సాక్షమ్ జిందాల్ %-% 332 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)
-మాజిద్ ముజాహిద్ హుస్సేన్ %-% 330 మార్కులు (ఐఐటీ బాంబే జోన్)
-పార్థ్ మందార్ వార్తక్ %-% 327 మార్కులు (ఐఐటీ బాంబే జోన్)
- ఉజ్వల్ కేసరి %-% 324 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)
-అక్షత్ కుమార్ చౌరాసియా %-% 321 మార్కులు (ఐఐటీ కాన్పూర్ జోన్)
- సాహిల్ ముఖేష్ దేవ్ %-% 321 మార్కులు (ఐఐటీ బాంబే జోన్)
- దేవేష్ పంకజ్ భయ్యా %-% 319 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)

వివిధ ఐఐటీ జోన్ల నుంచి టాప్ 500 ర్యాంకుల్లో నిలిచిన అభ్యర్థుల వివరాలు కూడా విడుదలయ్యాయి. ఇవి ఆయా ప్రాంతాల్లోని విద్యా ప్రమాణాలు, పోటీ తీవ్రతను సూచిస్తున్నాయి. అలాగే, ప్రతి ఐఐటీ జోన్ నుంచి అత్యధిక ర్యాంకులు సాధించిన మహిళా అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేశారు. ఇది ఇంజనీరింగ్ రంగంలో మహిళల పెరుగుతున్న ప్రాతినిధ్యాన్ని, ప్రతిభను తెలియజేస్తోంది.సబ్జెక్టుల వారీగా, మొత్తం మీద నిర్దేశిత కనీస కటాఫ్ మార్కులు సాధించిన అభ్యర్థులను మాత్రమే ర్యాంకుల జాబితాలో చేర్చినట్లు అధికారులు తెలిపారు. వివిధ కేటగిరీలకు సంబంధించిన కనీస కటాఫ్ మార్కుల వివరాలను కూడా విడుదల చేశారు.

# టెక్నాలజీ వినియోగంతో నేరాల నియంత్రణ

**విజయవాడ, జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)**టెక్నాల జీని అందిపుచ్చుకుని నేరాల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నామని హోంమంత్రి వంగల పూడి అనిత అన్నారు. విజయవాడ ప్రజలకు అవగాహన ఎక్కువ అని, శాంతిభద్రతల పరిరక్షణలో తాము భాగస్వాములవుతామని ముందుకు వస్తున్నారని అన్నారు. స్థానిక ప్రజలకు అవగాహన పెంచడంలోనూ పోలీసులు సక్సెస్ అయ్యారని అభినందించారు. విజయవాడ లో నూతనంగా నిర్మించిన సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ ను సోమవారం మంత్రి అనిత ప్రారంభోత్సవం చేశారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ ... ఇవాళ రాష్ట్రంలో మోడల్ పోలీస్ స్టేషన్లలో సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ టాప్ అని అన్నారు. కొన్ని పోలీస్ స్టేషన్లకు వస్తే బాధపెరుగుతుంది.. కానీ ఈ పోలీస్ స్టేషన్ కు వస్తే కార్పొరేట్ ఆఫీస్ కు వచ్చిన ఫీలింగ్ కలిగిందని చెప్పారు. ఇవాళ ప్రారంభించిన ఈ మోడల్ పోలీస్ స్టేషన్ 320 గజాల్లో సుమారు రూ.2.50 కోట్లతో అద్భుతంగా కట్టారని ప్రశంసించారు. ఇక్కడ ఏసీపీ నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు ప్రత్యేక రూమ్ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలో జిమ్ ఉన్న ఏకైక పోలీస్ స్టేషన్ కూడా ఇదేనన్నారు. పోలీసులు శారీరకంగా, మెంటల్ ప్రెజర్ తట్టుకునేందుకు యోగా, జిమ్ రూమ్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళలు ఫిర్యాదు చేయడానికి వస్తే వారి పిల్లలు ఆడుకోవడానికి ప్లేయింగ్ జోన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఏడాది కాలంగా విజయ వాడ కమిషనరేట్ పరిధిలో.. ముఖ్యంగా సత్యనా రాయణపురం పీఎస్ పరిధిలోరైల్వే స్టేషన్, గంజా బ్యాచ్, ధర్నా చౌక్ ఇలా చాలా హాట్ స్పాట్స్ ఎక్కువగా ఉన్న ప్రాంతమిది అని గుర్తు చేశారు. అందుకే ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్విజిబుల్ పోలీసింగ్ చేయడం ముఖ్యమని భావించి.. దాదాపు 200 కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు.

# మానవీయ కోణంలో కొల్లేరు సమస్యల పరిష్కారం

అమరావతి **జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)** పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది.




ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటు-వంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టు-దలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే పక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే

ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు- పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... 'కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు- ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు- అధికారులు, డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

# స్కూళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

**(మొదటి పేజీ తరువాయి)**

. జూన్ 12వ తేదీ నుంచి రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్ కు మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ఏ రైతు అయితే ఈ బియ్యం పండించారో... ఆయన చేతుల మీదుగానే పాఠశాలు, సంక్షేమ హాస్టల్స్ కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు- చేస్తున్నట్లు- తెలిపారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వంగా తమ బాధ్యతని తెలిపారు. మూడు పార్టీల కలయికతో బలంగా ఉన్న మార్కెట్ యార్డ్ కమిటీని ఏర్పాటు- చేయడం జరిగిందని, భవిష్యత్తులో వీరంతా కలసి, యార్డును మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం కొడాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా తోట కనకదుర్గ రాజశేఖర్, వైస్ ఛైర్మన్ గా అత్తలూరి గోపిచంద్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారకార్యక్రమం సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గౌరవ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'అకాల వర్షాలు, వరస ప్రకృతి విపత్తులతో ఈ ప్రాంత రైతాంగం ఎంతలా నష్టపోయిందో కళ్లారా చూశాం. రోడ్లపై ధాన్యాన్ని రాశులుగా పోసి కన్నీరు కార్చిన సందర్భాలు కోకొల్లలు. అన్నదాతల్లో ధైర్యం నింపడానికి ఆ రోజు పవన్ కళ్యాణ్ ఈ ప్రాంతాల్లో పర్యటించారు. తక్షణ నష్టపరిహారం రైతులకు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినా వైసీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరించారు. వైసీపీ ప్రభుత్వం రైతులను ఎంతలా వేధించింది అంటే... వారికి అనుకూలమైన మిల్లులకే ధాన్యం అమ్మాలని రైతులపై ఒత్తిడి తీసుకొచ్చారు. వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నా అక్కడికే వెళ్లి ఇవ్వాలని ఇబ్బందిపెట్టేవారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి నెలలు, సంవత్సరాల తరబడి డబ్బులు చెల్లించేవారు కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం సంక్షేమం పేరిట గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసింది. దాదాపు రూ.10 లక్షల కోట్లు- అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రూ.1674 కోట్లు- బకాయిలు పెట్టి వెళ్లిపోయారు. ఒక్క కృష్ణా జిల్లాలోనే దాదాపు 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. మిగిలిన ధాన్యాన్ని కోనసీమ, ఏలూరు నుంచి ఓపెన్ మార్కెట్ ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకున్నాం. రైస్ మిల్లులకు రూ. 470 కోట్లు- బకాయిలు పెడితే ... కూటమి ప్రభుత్వం దూ. 360 కోట్లు- చెల్లించి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వారిని భాగస్వాములు చేశాం. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతుందని రైతాంగం ఆందోళన చెందుతుంటే 5 కోట్ల 13 లక్షల గోతాలు ఇచ్చి రైతులను ఆదుకున్నాం. రైతులు ఏ మిల్లుకు అమ్ముకోవాలంటే ఆ మిల్లుకు అమ్ముకునేలా వెసులుబాటు- కల్పించాం. వాట్సాప్ ద్వారా ధాన్యాన్ని అమ్ముకునేలా సాంకేతిక ను తీసుకొచ్చాం. రైతుల కోసం తీసుకొస్తాం. ఇంటింటికీ రేషన్ పేరిట వైసీపీ ప్రభుత్వం రూ.1650 కోట్లతో 9360 ఎం.డి.యూ. వాహనాలు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. ఈ వాహనాల వల్ల వినియోగదారులకు ఎటు-వంటి ప్రయోజనం కలుగలేదు. ఎం.డి.యూ. వాహనాలు ఎప్పుడు ఎక్కడికి వస్తాయో ఎవరికీ సరైనా సమాచారం ఉండేది కాదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో1.46 కోట్ల కుటు-ంబాలకు 29,761 రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నాం. ప్రతి నెలా 1 నుంచి 15 తేదీలోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయి. ఆదివారాల్లోనూ సరుకు లు పంపిణీ చేస్తాం. ఆ సమయంలో ఎప్పుడైనా లబ్ధిదారులు రేషన్ తీసుకునే వీలుంటు-ంది. గతంలో వలే వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదు. వీలున్న సమయంలో రేషన్ దుకాణాల దగ్గరకు వెళ్లి సరకులు తెచ్చుకోవచ్చు. దివ్యాంగులకు, 65 ఏళ్లు నిండిన వృద్ధులకు ప్రతి నెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందిచేలా చర్యలు తీసుకున్నాం.కూటమి విజయానికి ఏడాది పూర్తవుతున్న తరుణంలో ఈ నెల 4వ తేదీన జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నాం. సుపరిపాలనకు ఏడాది పేరుతో ఉదయం మహిళలు రంగవల్లులు వేసి కూటమి విజయాన్ని పండగలా చేసుకుంటారు. పీడ విరగడై ఏడాది పేరుతో యువత సాయంత్రం దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చి పండగ చేసుకుంటారని అన్నారు.

# తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు

**(మొదటి పేజీ తరువాయి)**

తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు- మహిళా శక్తి క్యాంటీ-న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు-న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ-లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షక బటులే భక్షకబటులు అయ్యారు

## కర్నూలు ఫోర్త్ టౌన్ ఇన్స్ పెక్టర్ మధుసూదన్ గౌడ్ అరెస్ట్...

## లంచం ఇవ్వకపోతే 20 ఏళ్ల జైలు శిక్ష వేయిస్తానని బెదిరింపు

## తాజా కేసుల్లో కాక పాత కేసులో లంచం డిమాండ్

## రూ.80,000 లంచంతో పట్టుబడ్డ హెడ్ కానిస్టేబుల్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 2)**
కొత్త కేసులలోనే కొందరు పోలీసులు లంచాలు అడుగుతారని తెలిసిందే.అయితే ఇక్కడ ఓ పోలీస్ అధికారి దాదాపుగా క్లోజ్ అయిన పాత కేసును రీ ఓపన్ చేస్తానంటూ పలుమార్లు బెదిరించి లంచం తీసుకున్నాడు.. లంచం ఇవ్వకపోతే ఆ పాత కేసులో 20 ఏళ్ల శిక్ష వేయిస్తానంటూ బెదిరించాడు.బాధితుడు కాళ్ల వీళ్ళ పడ్డ నేను ఏ తప్పు చేయలేదని ఎంత బ్రతిమాలిన కనికరించని సదరు పోలీస్ ఇన్స్పెక్టర్ లంచం కావాలంటూ. పట్టుపట్టాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు లంచం ఇవ్వడంతో పాటు అతనికి సహకరించిన హెడ్ కానిస్టేబుల్ ను ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టించాడు. ఇది పోలీస్ వ్యవస్థలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు ఉదాహరణ.శాంతి భద్రతల విషయంలో పోలీసులు.బ్లాక్ మెయిలర్లను పట్టుకోవాల్సిన పోలీసులే.బ్లాక్ మెయిలర్లుగా మారి.. పాత విషయాలను అడ్డుపెట్టుకొని లంచం ఇవ్వాలంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో గత సంవత్సరంలో దాదాపుగా క్లోజ్ అయిన ఒక కేసును రీ ఓపన్ చేస్తానంటూ బెదిరించి లంచం అడిగారు. ఆ వ్యవహారంలో ఏసీబీ అధికారులు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మధుసూదనగౌడ్, అతనికి సహకరించిన హెడ్ కానిస్టేబుల్ రవి లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు చెప్పిన వివరాలు బాధితుని కథనం మేరకు.. వివరాలు ఇలా ఉన్నా

కర్నూలు నగరంలోని షరీన్ నగర్ ప్రాంతానికి చెందిన బెస్త రఘు అతని సోదరుడు రవికుమార్ నగర శివారులోని గుత్తి పెట్రోలు బంకు సమీపంలో వందన ఫుడ్స్ పేరిట బ్రెడ్లు, బన్నులు తయారు చేసే బట్టీ నిర్వహిస్తున్నారు. వారికి మైదాపిండి సరఫరా చేసే స్థానిక కల్లూరు ఎస్టేట్కు చెందిన చలపతి అనే కిరాణా వ్యాపారితో వైరం ఏర్పడింది. వారిపై ఆయన దాడి చేయడంతో చలపతిపై కర్నూలు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. తర్వాత చలపతి సైతం తనపై హత్యాయత్నం చేశారంటూ బేస్త రఘు, బేస్త రవిపై కోర్టులో ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు 2024, జూన్ 30న నాలుగో పట్టణ పోలీసులు బేస్త రఘు సోదరులపై ఐపీసీ 384, 307 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.కొందరితో గొడవపడ్డారు. ఆ గొడవలో ఇరు వర్గాలకు గాయాలయ్యాయి. దీంతో అప్పటి ఫోర్త్ టౌన్ ఇన్స్పెక్టర్శంకరయ్య ఇరువురిపై కేసు కట్టారు. దీంతో ఆ కేసులో ఇద్దరు రాజకీ వచ్చారు. దీంతో కేసు దాదాపుగా ముగిసిపోయిందని అప్పటి ఇన్స్పెక్టర్ శంకరయ్య రఘుకు తెలిపాడు. ఆ మేరకు వారు కేసు వ్యవహారం తెగిపోయిందని అనుకున్నారు

అయితే తాజాగా నెల రోజుల క్రితం కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి రఘుకు ఫోన్ చేశారు. 2024 లో మీ పై ఉన్న కేసు ఇంకా పూర్తికాలేదు... ఆ కేసు విషయమై మాట్లాడాలని స్టేషన్ కు రమ్మన్నారు

స్టేషన్ కు వెళ్లిన రఘు అతని సోదరుడు రవి లను ఇన్స్పెక్టర్మధుసూదన గౌడ్ బెదిరించారు. ఆ కేసు ఇంకా క్లోజ్ కాలేదు.. నేను అనుకుంటే ఆ కేసులో మీకు 20 ఏళ్లు శిక్ష వేస్తానని బెదిరించారు. అలా జరగకూడదు అంటే లక్ష రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బెస్త రవి తెలిపారు. అయితే తమ వద్ద అంత డబ్బు లేదని ప్రస్తుతానికి రూ.10,000 ఉన్నాయని మిగిలిన డబ్బు తర్వాత ఇస్తామని సీఐ కి చెప్పి బయటకు వచ్చారు. అయితే ఒప్పుకున్న మొత్తం డబ్బు కట్టాల్సిందేనట్టు పోలీసులు బాధితులను వేధించసాగారు. దీంతో వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. లంచం మొత్తం పై ఫోర్త్ టౌన్ పోలీసులతో బేరసారాలు జరిపించారు. బే రసారాలలో పోలీసులు దయ తలచి పదివేలు తగ్గించారు. దీంతో 80 వేల రూపాయలు లంచంగా ఇవ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ మేరకు ఆదివారం లంచం ఇస్తానని బాధితుడు పోలీసులకు చెప్పారు. ఆ విషయాలను ఏసీబీ అధికారులు సాక్ష్యాలుగా రికార్డు చేసుకున్నారు. అదే క్రమంలో ఏసీబీ అధికారులు నిఘా పెట్టి బాధితులతో పాటు లంచం ఇచ్చేందుకు రంగంలోకి దిగారు. ఆ మేరకు హెడ్ కానిస్టేబుల్ రవి లంచం సొమ్ము తీసుకునేందుకు స్థానికంగా ఉన్న హొటల్కు రమ్మన్నాడు. అక్కడకు రాగానే బాధితుని నుంచి లంచం మొత్తం రూ.80000 తీసుకున్నాడు. అప్పటికే కాపుగాసి ఉన్న ఏసీబీ అధికారులు అతనిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, అతని చేతులకు కెమికల్ టెస్ట్ చేసి, నగదు సీజ్ చేశారు. ఆ మేరకు ఆ కేసులో ఏ1 ముద్దాయిగా ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ ను. ఏ 2 ముద్దాయిగా హెడ్ కానిస్టేబుల్ రవి ను చేర్చి లంచం తీసుకున్నట్లు కేసు నమోదు చేశారు. వారిని అరెస్టు చేశారు. ఒక పోలీస్ ఇన్స్పెక్టర్ ఏసీబీ కేసులో ట్రాప్ కావడం సంచలనంగా మారింది. కాగా ఈ మధ్యకాలంలో చాలా పోలీస్ స్టేషన్లలో లంచాలు తీసుకోవడం, సివిల్ పంచాయతీలు చేయడం బాగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో ఏసీబీ కేసు నమోదు కావడంతో పోలీస్ డిపార్ట్మెంట్ లోనే గాక... పోలీసుల బాధితులలో కూడా కదలిక వచ్చింది. ఏది ఏమైనా ఇలాంటి ఏసీబీ రైడ్ లు తరచుగా జరగాలని ప్రజలు నాయకులు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల పట్ల ప్రభుత్వం సీరియస్ గా స్పందించాలని వారు కోరుతున్నారు.

### ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ స్టేషన్ అవినీతికి సూపర్ మార్కెట్ అడ్డా.......

అనిశా కేసులో ఫిర్యాది బేస్త రఘు మీడియాతో మాట్లాడుతూ నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ అవినీతికి సూపర్ మార్కెట్లా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు చేసి వ్యాపారం చేస్తూ కష్టాల్లో ఉన్న తమను తప్పుడు కేసు నెపంతో డబ్బు కోసం వేధించారన్నారు. చివరికి అనిశాను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి జూన్ 02(రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో అయనను కలిసి కర్నూలు టూ విజయవాడ కు విమాన సర్వీసులను అందుబాటులోకి తీసుకోచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా విమాన సర్వీసుల పై చర్చించారు..అనంతరం ఓర్వకల్లు వద్ద డ్రోన్ల తయారీ పరిశ్రమను త్వరగా ప్రారంభించాలని మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎం.పి వినతి పత్రం సమర్పించారు..



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 83 ఫిర్యాదులు.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 2)**
కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయి.కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో ఇంటర్ చదివిన మా అమ్మాయికి, అబ్బాయికి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఫరూక్ అనే వ్యక్తి రూ. 2 లక్షల 26 వేలు తీసుకొని మోసగించారని కర్నూలు, అరుంధతి నగర్ కు చెందిన డి . ఉమాబాయి ఫిర్యాదు చేశారు. కర్నూలులో ఇంటింటి సర్వే చేయించే ఉద్యోగాలు ఇప్పిస్తామని నెలకు రూ. 26 వేలు జీతం అని చెప్పి రవి, ధనుంజయ్ లు మా ఇద్దరిని నుండి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు సీతారామ నగర్ కు చెందిన టి . గురు పవన్ భరత్, గురు కిశోర్ వర్మలు ఫిర్యాదు చేశారు. కెనడాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ కు చెందిన అభిలాష్ రూ. 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , బుధవార పేటకు చెందిన అఖిలేష్ ఫిర్యాదు చేశారు. చిట్టీల పేరుతో డబ్బులు కట్టించుకుని కర్నూలు షరీఫ్ నగర్ చెందిన హేమంత్ కుమార్, అతని తల్లి పరమేశ్వరి లు కలిసి మోసం చేశారని కర్నూలు ఆదిత్య నగర్ చెందిన శివ రాఘవాచారి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.



# సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రైమరీ స్కూళ్లు ప్రధానోపాధ్యాయులు గా పదోన్నతి కల్పించాలి- ఆప్టా

**కర్నూలు, ప్రతినిధి జూన్ 02(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతి మరియు బదలీ ల యందు సర్ప్లస్ అయిన స్కూల్ అసిస్టెంట్ టీచర్లకు కన్వర్షన్ ఇచ్చి ప్రైమరీ పాఠశాలకు పంపటం అనే ఆలోచనను ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ( ఆప్టా) మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. అయితే ప్రభుత్వం అదే విధంగా ముందుకు వెళుతున్నది. విషయ నిపుణులు అయిన వారి సేవలను ఉన్నత పాఠశాల లో లేదా ప్రాథమికోన్నత పాఠశాల లో ఉన్నత తరగతుల బోధనకు వినియోగించుకోవాలి గాని , ఒకే క్యాడర్ అనే కుంటి సాకుతో వారిని ప్రైమరీ పాఠశాలకు పంపడం శాస్త్రీయత కాదు. ఈ విధానం సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఉన్న ప్రమోషన్ అవకాశాలను దెబ్బతీయడం అవుతుంది. మరల పుండు మీద కారం చల్లినట్లు గా రాబోయే డి ఎస్ సి ద్వారా ప్రైమరీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులను నియమిస్తాం అనే ఆలోచన తో ప్రకటన చేయడం మరింత దారుణం.ఈ విధమైన ఆలోచన ను విద్యా శాఖ అధికారులు వెంటనే విరమించుకుని అన్ని జిల్లాల యందు సర్ప్లస్ స్కూల్ అసిస్టెంట్ లను తాత్కాలిక సర్దుబాటు చేసిన వెంటనే మిగిలిన ప్రైమరీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులను సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాత్రమే ప్రమోషన్ కల్పించి నియామకం జరపాలని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు ప్రభుత్వం ను కోరారు.ఈ విధంగా సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఉన్న ప్రమోషన్ లను దెబ్బ తీసే ఆలోచన ను వెంటనే విరమించాలి అని లేని పక్షంలో రాష్ట్రం లో పని చేసే ఉపాధ్యాయులు యందు సెకండరీ గ్రేడ్ టీచరు లు సంఖ్యా పరంగా అధికులు అనే విషయం అందరికీ తెలిసిన విషయమే. వారందరూ ఏకతాటి పై వచ్చి ఉద్యమిస్తారు అనే విషయాన్ని వారు స్పష్టం చేశారు. ఇప్పటికీ అధికారులు సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రైమరీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు గా ప్రమోషన్ కల్పిస్తాం అని చెబుతున్నారు కానీ ఎ జిల్లాకు ఎన్ని ప్రమోషన్ లు కల్పిస్తాం అనే విషయం లో స్పష్టత ఇవ్వడం లేదు. వెంటనే అన్ని జిల్లాల యందు అన్ని మోడల్ ప్రైమరీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు గా సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాత్రమే ప్రమోషన్ కల్పించి నియామకం జరపాలని వారు డిమాండ్ చేశారు.

# యోగాంధ్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

### పొదుపు సంఘాల మహిళలకు ముగ్గుల పోటీలు





**కర్నూలు ప్రతినిధి జూన్ 02 (రిపబ్లిక్ న్యూస్)**సోమవారం యోగాంధ్ర మాసోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం స్థానిక దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ పాఠశాల మైదానంలో, మెప్మా విభాగం అధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు యోగాంధ్ర చైతన్య ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ విజేతగా జె.స్వప్న, ద్వితీయ విజేతగా ఎస్.రాజేశ్వరి, తృతీయ విజేతగా జి.భవన గెలుపొందగా, వారికి కమిషనర్ బహుమతులు అందజేశారు. అలాగే పాల్గొన్న వారందరికీ సైతం బహుమతులు అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు తమ జీవితంలో యోగాను ఓ భాగంగా చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, యోగా మాసోత్సవ కార్యక్రమాల్లో జనం పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టౌన్ మెప్మా ప్రాజెక్ట్ మిషన్ అధికారి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

### నిరుపేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి - ఎన్. లెనిన్ బాబు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిమాండ్.





**కర్నూలు ప్రతినిధి జూన్ 0 2 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీల అమలు చేసి నిరుపేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ లెనిన్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం నాడు కల్లూరు తాసిల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శ్రీ రామచంద్ర నగర్ సెంటర్ నుండి కల్లూరు ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ గా వచ్చి తదంతరం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రవర్తన అధికారులకు వచ్చిన వెంటనే నిరుపేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాల నిర్మాణం కోసం కేటాయించి 5 లక్షల రూపాయలు నిర్మాణానికి మంజూరు చేస్తామని హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు ఏడాదికి ఆర్థిక సహాయం, చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి 15వేల రూపాయలు అదేవిధంగా 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి నెలకు ?3000 వీటితోపాటు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు, నెలకు 1500 రూపాయలు మహిళలకు, మూడు గ్యాస్ ఉచిత సిలిండర్లు ఇస్తామన్న హామీలు అమలు నోచుకో పోవడం పట్ల సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. అమరావతి పోలవరం నిర్మాణాలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులను కేటాయించి ఇతర ప్రాంతాల అభివృద్ధి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని విమర్శించారు.

కార్పొరేటు వ్యక్తులకు ఎకరా 99 రూపాయల కు లీజుకు ఇస్తూ మరోవైపు నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఎందుకు ఇవ్వడం లేదని, నిరుపేదలు అంటే ఇంత నిర్లక్ష్యమా ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలలో మౌలికమైన సదుపాయాలు కల్పించడం, టీడికో లబ్ధిదారులకు వెంటనే అందించాలని మౌలికమైన సదుపాయాలు కూడా కల్పించాలని కోరారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసినందుకు ఉద్యమాలు కొనసాగిస్తామని, నిరుపేదల ఇళ్ల స్థలాల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వారికి న్యాయం చేసే విధంగా అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

### -నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16 అర్జీలు



**కర్నూలు ప్రతినిధి జూన్ 02(రిపబ్లిక్ న్యూస్)**
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న సమస్యలకు సత్వరమే పరిష్కార చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..**

1. నగరంలోని ముఖ్య కూడళ్లలో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష, సి.హెచ్. శ్రీనివాసులు వినతిపత్రం అందజేశారు.2. శ్రీనివాస నగర్ నందు కుక్కల బెడద ఎక్కువైందని స్థానికులు దాసన్న ఫిర్యాదు చేశారు.
3. ఎఫ్సిఐ కాలనీ-1 నందు జీడి దీపాలు మరమ్మతులు చేపట్టాలని స్థానికుడు ఆర్.శ్రీనివాసరావు విన్నవించారు.
4. జొహారపురం ఇందిరమ్మ కాలనీ నందు డ్రైనేజీ మీరు సక్రమంగా ప్రవహించడం లేదని స్థానికుడు సి.వెంకటరమణ ఫిర్యాదు చేశారు.



5. ఏ. క్యాంపు భారత్ నగర్ నందు డ్రైనేజీ కాలువలు, తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు సుభాషిణి, సరోజమ్మ, సుశీలమ్మ విన్నవించారు.
6. కృష్ణ నగర్ ఐటిసి వద్ద ఓపేన్ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని సంకల్ప సాయి స్వామి నగర్ వాసులు జి.రామకోటయ్య, పి.శివప్రసాద్ కోరారు.7. ఈ నెల 7న బక్రీద్ సందర్భంగా ఈద్గాల్లో శుభ్రత పనులు చేపట్టాలని మన్సూర్ బాష, అబ్బాస్, తదితరులు విన్నవించారు.

# పురం వాసులు బెంగళూరుకు సులువుగా వెళ్లొచ్చు

## - పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



**రిపబ్లిక్ న్యూస్,అనంతపురం, జూన్ అర్బన్ 02 :** అనంతపురం ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది. ఈ నూతన రైలు సేవను జూన్ 4న 2025 (బుధవారం) మధ్యాహ్నం 1:30 గంటలకు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అనంతపురం రైల్వే స్టేషన్లో ఘనంగా ప్రారంభించనున్నారు. అనంతపురం- బెంగళూరుకు రైలును పొడిగిస్తూ కేంద్ర రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కృషి ఫలించింది. ఈ రైలు అనంతపురం నుండి ప్రతిరోజూ మధ్యాహ్నం 2:10 గంటలకు బెంగళూరుకు బయలుదేరుతుంది. ఈ మెము రైలు ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుంది. కేవలం 50 రూపాయల టికెట్ ధర తో బెంగుళూరుకు చేరుకోవచ్చు. చిరు ఉద్యోగులకి, ఉద్యోగ అన్వేషణలో వున్న నిరుద్యోగులకు, వ్యాధి గ్రస్తులు మెరుగైన వైద్యం కోసం బెంగుళూరులోని ఆసుపత్రులకు వెళ్లి రావటానికి ఈ రైలు ఎంతో సౌకర్యంగా వుంటుందన్నారు. ఈ సేవ రెండూ నగరాల మధ్య రవాణా సౌలభ్యాన్ని పెంచి, ప్రజలకు ప్రయాణంలో మరింత సౌకర్యాన్ని అందించనుంది. ఈ రైలు ప్రారంభానికి కావలసిన అనుమతులు మంజూరు చేయడంలో సహకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, వి. సొమ్మన్నకి, అలాగే దక్షిణ మధ్య, దక్షిణ పశ్చిమ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసా రు. అనంతరం ఈ అభివృద్ధి అనంతపురం ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కల్పించడంతో పాటు ఆర్థిక , సామాజిక అభివృద్ధికి దోహదపడనుందని ఎంపీ తెలిపారు.

# పదవీ విరమణ పొందిన సి.ఐ కి ఘన సన్మానం

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్



**రిపబ్లిక్ న్యూస్,అనంతపురం అర్బన్ జూన్ 2 :** పోలీసుశాఖకు సుమారు మూడున్నర దశాబ్దాల కాలం పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన సి.ఐ చిన్నగౌస్ ను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ ఘనంగా సన్మానించారు. మే 31 న ఉరవకొండ రూరల్ సి.ఐ గా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఛాంబర్ లో సి.ఐ దంపతులకు ఎస్పీ సన్మానం చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏ ఉద్యోగి అయినా పదవీ విరమణ పొందడం సహజమన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలలోకెల్లా పోలీసుశాఖ కీలకమైందన్నారు. ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి వారి సాధకబాధకాల్లో మమేకమై సేవలందించే అవకాశం పోలీసుశాఖలోనే అధికంగా ఉంటుందన్నారు. సుమారు మూడున్నర నుండీ నాలుగు దశాబ్దాలు కాలం పాటు సమాజం కోసం అహర్నిశలు కష్టించి సేవలందించి పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది జీవితాలు సార్థకమన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ తడితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సీనియర్ నేత గుండెపోటుతో మృతి







**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం జూన్ 2 :** మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తోపుదుర్తి భాస్కర్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రామ్మోహన్ రెడ్డి సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అనంత చంద్రారెడ్డి, తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, రాప్తాడు సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మేయర్ వసీం, నాయకులు అనంతపురం శ్రీనివాస్ నగర్ లోని తోపుదుర్తి భాస్కర్ రెడ్డి నివాసానికి వెళ్లి తోపుదుర్తి రామ్మోహన్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ద

# స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

### ఆస్తి పన్ను పెంపును వ్యతిరేకించండి, -రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన,రీ సర్వేను ఆపాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్ బాబురావు




**రిపబ్లిక్ న్యూస్,అనంతపురంజూన్ 02 :** సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గణేనాయక్ భవన్ నందు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్కరణల వల్ల అధిక భారం ప్రజల నెత్తున పడటంపై సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,సి. హెచ్ బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ఆదానికి దాసోహం చేస్తూ, ప్రజలపై విద్యుత్ బారాల మోపుతున్న వైఖరి పై. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలని చైతన్యం చేయాలనీ, పిలుపు 0 నిచ్చింది. రాష్ట్రంలో సుమారు 18 వేల కోట్ల రూపాయలు పైగా రాష్ట్ర ప్రజానీకం పై విద్యుత్ సర్దుబాటు పేరుతో,విద్యుత్ చార్జీలు పెంచారని, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని సెకి ద్వారా,ఆదాని కంపెనీతో విద్యుత్ ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ ఒప్పందాలలో ఆదాని కంపెనీలకు కోట్ల రూపాయలు ముడుపులు ముట్టాయని,వాటి మీద అమెరికా దేశంలో కేసులు వేయడంతో వెలుగులోకి వచ్చాయని ముడుపులు ఇచ్చిన వారి పైన, తీసుకున్న వారిపైన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, రైతులకు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని చెప్పి. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు పెంచి, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని, మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అందరూ కలిసి ఆదానికి దాసోహం చేస్తున్నారని, ముఖ్యంగా,ఆస్తి పన్ను పెచటం కోసం రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే చేస్తున్నదని సిపియం ఈ సర్వేను అడ్డుకుంటుందని హెచ్చరించారు. ప్రజలందరినీ కలుపుకొని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలపై,స్మార్ట్ మీటర్లలపైన, ఆస్తి పన్ను పెంపుకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి,సిటిజెన్స్ ఫోరమ్ నాయకులు, ఏ.జి.రాజమోహన్, సిపియం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ముత్తుజ,వెంకటనారాయణ,ప్రకాష్, గోపాల్,మసూద్,ఇర్ఫాన్, నగర కమిటీ సభ్యులు బుల్లె రాజు, ఎన్టీఆర్ శ్రీనివాసులు,లక్ష్మీ నరసమ్మా, లక్ష్మీనారాయణ, ఎర్రి స్వామి, మెడికల్ రెప్ నాయకులు శ్రీనివాసరావు, రామాంజి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే రంజాన్ నుంచి ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ఇస్తాం

### రూ.65 లక్షలతో మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం - ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి







**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం అర్బన్ జూన్ 02 :** నగరంలోని అశోక్ నగర్ లో 65 లక్షలతో నిర్మించిన మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసుల తో కలిసి ప్రారంభించారు. ముందుగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. షకీల్ షఫీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే రంజాన్ నుంచి ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం రంజాన్ తోఫా అందిస్తుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడు నెలల క్రితం ఇదే మసీదుకు తానే భూమి పూజ చేశానని, ఇప్పుడు ఆ మసీదు ప్రారంభోత్సవం కూడా తన చేతుల మీదుగా జరగడం ఆనందంగా ఉందన్నారు. ఇంతమంది మతపెద్దలు ముతవల్లుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక హజ్ యాత్ర, దుల్హన్ పథకం, షాదీఖానాలకు సహకారం అందిస్తోందన్నారు. నగరంలో మొత్తం 125 మసీదులు ఉన్నాయని, అక్కడ ఏమైనా మరమ్మతులు, మౌళిక సదుపాయాల కోసం నిధులు వచ్చేలా తన వంతుగా సహకరిస్తానన్నారు. కబరస్థాన్ లో కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్, స్ట్రీట్ లైట్లకు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నగరంలో ముస్లిం సోదరులకు ఏ ఇబ్బంది ఉన్నా.. తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

### ముస్లింల సంక్షేమానికి, ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది

అనంతరం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ ఏడాది కాలంలోని అనేక అంశాల్లో సానుకూలంగా స్పందించిందన్నారు. ముస్లింల సంక్షేమానికి, భద్రతకు ఈ ప్రభుత్వం అండగా ఉందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఏపీ రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కె.ఎం సఫివుల్లా వివిధ రాష్ట్రాల నుంచి ముతవల్లులు, మత పెద్దలు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచండి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం,గుత్తి,జూన్ 02:** ఆర్టీసీ బస్టాండు ,పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆర్టీసీ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండు, డిపో పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆర్టీసీ బస్టాండు, పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచాలని, ప్రతిరోజు ఉదయంతో పాటు మధ్యాహ్నం మూడున్నర గంటల నుంచి నాలుగున్నర గంటల వరకు ఆర్టీసీ అధికారులు దగ్గర ఉండి పారిశుద్ధ కార్యక్రమాలను సంబంధిత సిబ్బందితో నిర్వహింపజేయాలన్నారు. బస్టాండ్ లోని బస్సుల రాకపోకలకు సంబంధించిన కాల నిర్ణయపట్టిక బోర్డును,మరుగుదొడ్లను పరిశీలించారు. బస్టాండు పాతబడి పోయిందని సదరు బస్టాండ్ ను పడగొట్టి నూతన బస్టాండ్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని జిల్లా కలెక్టర్ కు వివరించారు. నూతన బస్టాండ్ నిర్మాణం జరిగే వరకు బస్టాండ్ ను ఎల్లవేళలా ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్వహించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా డస్ట్ బిన్ లలోనే చెత్తను వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాత డస్ట్ బిన్ ల స్థానంలో నూతన డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలన్నారు. బస్సుల రాకపోకల పై ఎప్పటికప్పుడు అనౌన్స్ మెంట్ ద్వారా ప్రయాణికులకు తెలియజేయాలన్నారు. బస్టాండ్ లోని దుకాణ దారులు తమ దుకాణాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డిపో లోకి వెళ్లి డిపో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్,స్థానిక తహసిల్దార్ ఓబులేసు,అనంతపురం, గుంతకల్ డిపో మేనేజర్లు నాగభూపాల్, గంగాధర్ ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేంద్రబాబు, ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే రంజాన్ నుంచి ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ఇస్తాం

### రూ.65 లక్షలతో మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం - ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి







**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం అర్బన్ జూన్ 02 :** నగరంలోని అశోక్ నగర్ లో 65 లక్షలతో నిర్మించిన మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసుల తో కలిసి ప్రారంభించారు. ముందుగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. షకీల్ షఫీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే రంజాన్ నుంచి ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం రంజాన్ తోఫా అందిస్తుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడు నెలల క్రితం ఇదే మసీదుకు తానే భూమి పూజ చేశానని, ఇప్పుడు ఆ మసీదు ప్రారంభోత్సవం కూడా తన చేతుల మీదుగా జరగడం ఆనందంగా ఉందన్నారు. ఇంతమంది మతపెద్దలు ముతవల్లుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక హజ్ యాత్ర, దుల్హన్ పథకం, షాదీఖానాలకు సహకారం అందిస్తోందన్నారు. నగరంలో మొత్తం 125 మసీదులు ఉన్నాయని, అక్కడ ఏమైనా మరమ్మతులు, మౌళిక సదుపాయాల కోసం నిధులు వచ్చేలా తన వంతుగా సహకరిస్తానన్నారు. కబరస్థాన్ లో కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్, స్ట్రీట్ లైట్లకు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నగరంలో ముస్లిం సోదరులకు ఏ ఇబ్బంది ఉన్నా.. తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

**ముస్లింల సంక్షేమానికి, ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది**

అనంతరం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ ఏడాది కాలంలోని అనేక అంశాల్లో సానుకూలంగా స్పందించిందన్నారు. ముస్లింల సంక్షేమానికి, భద్రతకు ఈ ప్రభుత్వం అండగా ఉందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఏపీ రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కె.ఎం సఫివుల్లా వివిధ రాష్ట్రాల నుంచి ముతవల్లులు, మత పెద్దలు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా పురోగతి తీసుకురావాలి

### అధికారులు పెన్షన్లు,పీడీఎస్,పంపిణీ పై దృష్టి పెట్టాలి -వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్



**రిపబ్లిక్ న్యూస్,అనంతపురం కలెక్టరేట్ జూన్ 02 :** ఉపాధి హామీ పనుల్లో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఉపాధి హామీ పథకం, యోగాంధ్ర, తదితర అంశాలపై డ్వామా పిడి, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు, బీటీ రోడ్లు, సిసి డ్రైన్స్ నిర్మాణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాల్లో పురోగతి తక్కువగా ఉందని, పెండింగ్ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద పశువుల తొట్టెలు, పల్లె వనాలు, చెత్త కలెక్షన్ టబ్స్, లేబర్ బడ్జెట్, డైలీ లేబర్ టర్నవుట్, 90 డేస్ హౌసింగ్, ఫారంపాండ్స్, పల్లె పుష్కరిణి, మినీ అమృత్ సరోవర్, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జల్ సంచాయ్ జన్ భాగీదరి, తదితర అంశాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా పనుల్లో పెండింగ్ ఉన్న మండలాల్లో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించాలన్నారు. ఫారంపాండ్స్, మినీ అమృత్ సరోవర్ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మండలాల్లో తాగునీటి పథకాలకు సంబంధించి రోజువారిగా రిపోర్ట్ అందించాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈని ఆదేశించారు. ఆయా మండలాల్లో డ్రింకింగ్ వాటర్ స్కీములు, సిపిడబ్ల్యు స్కీములు, బోర్ వెల్స్, సత్యసాయి స్కీము, ఇతర పథకాలు పనిచేస్తున్నాయా, మరమ్మత్తులు చేస్తున్నారా, తదితర అంశాల వాటికి సంబంధించి రోజువారీగా మానిటర్ చేసి ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు నివేదిక అందజేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పెన్షన్ల పంపిణీ, ప్రజా పంపిణీ వ్యవస్థ, విత్తనాల పంపిణీ, యోగాంధ్రపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎఫ్.పి షాపుల నుంచి 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికి పరిమితమైన వారికి ముందుగా ఇంటింటికి వెళ్లి రేషన్ సరఫరా చేయాలని, ఈ విషయమై మానిటర్ చేయాలన్నారు. రైతు సేవ కేంద్రాలలో విత్తనాలు, ఎరువులు సరిపడా వచ్చాయా, రైతుల రిజిస్ట్రేషన్ చేసుకుని సరిపడా ఇస్తున్నారా అనేది మానిటర్ చేయాలని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై కూడా ఈ వారంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ కి సంబంధించి రోజు లక్ష రిజిస్ట్రేషన్స్ చేయించాలని లక్ష్యం కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి కేటాయించిన లక్ష్యాన్ని రోజు పూర్తి చేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి యోగా చేయాలని అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ యోగా చేసేలా చూడాలన్నారు. మండల స్థాయిలో యోగాంధ్ర కాంపిటీషన్స్ నాలుగు రోజులపాటు నిర్వహించాలని, కాంపిటీషన్స్ పెద్ద స్థాయిలో నిర్వహించి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. మండల వారీగా అన్ని కేటగిరీలలో కాంపిటీషన్స్ చేశారా లేదా అనేది చూడాలని, షెడ్యూల్స్ ఏర్పాటు చేసుకుని కాంపిటీషన్స్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, డా. ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కళారాధన వేసవి శిక్షణ శిబిరాల ముగింపు ఉత్సవం

. పదవ తరగతి అత్యుత్తమ ర్యాంకర్లకు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి గుర్రాల రామకృష్ణయ్య ప్రతిభా పురస్కారాల ప్రదానం

. అలరించిన బాలల సాంస్కృతిక ప్రదర్శనలు - 25 సంవత్సరాలుగా కళారాధన సేవలు అద్వితీయం: పట్టణ ప్రముఖులు.

నంద్యాలలో ఏడాది పాటు రజతోత్సవ రాష్ట్రస్థాయి సాంస్కృతిక వేడుకలు: డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రవి కృష్ణ,







**నంద్యాల జూన్ 2( రిపబ్లిక్ న్యూస్)**

కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల, నంద్యాల ఐఎంఏ,లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక శాఖ సహకారంతో నెలరోజులపాటు నిర్వహించిన 24 వ ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం "కళా సాధన 2025 "ముగింపు ఉత్సవం సోమవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ ల నిర్వహణలో జరిగిన ఈ ముగింపు వేడుకలలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, ప్రముఖ న్యాయవాది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, మార్క్ ఫెడ్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసి రెడ్డి, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధం శెట్టి రాజారాం అతిథులుగా పాల్గొని నటరాజు విగ్రహానికి పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాన్ని ప్రారంభించారు. తదుపరి శిక్షణ పొందిన బాలలు వేసిన చిత్రకళా ప్రదర్శన, హస్తకళా ప్రదర్శనను అతిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో నంద్యాల జిల్లా స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన లక్ష్మీ ఇంగ్లీష్ మీడియం స్కూల్కు చెందిన ఇష్రత్, బాలాజీ కాంప్లెక్స్ కేశవరెడ్డి స్కూలుకు చెందిన కాత్యాయని, గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన నర్సి రెడ్డి, ప్రభుత్వ పాఠశాలలలో ప్రథమ స్థానం సాధించిన, పాములపాడు మోడల్ స్కూల్ కు చెందిన మల్లన్న, శ్రీశైలం బీసీ వెల్ఫేర్ స్కూల్ కు చెందిన ద్వితీయ స్థానం సాధించిన రమజాన్, ఎల్లా వత్తుల జిల్లా పరిషత్ స్కూల్ కు చెందిన నాగేంద్రబాబు, తృతీయ స్థానం సాధించిన బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ స్కూల్కు చెందిన సుమంత్,పాములపాడు మోడల్ స్కూల్ కు చెందిన యశస్విని లకు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి విద్యావేత్త గుర్రాల రామకృష్ణయ్య ప్రతిభా పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెదుర్ల రామ చంద్ర రావు మాట్లాడుతూ నంద్యాలలో కళా రంగ వైభవానికీ, చిన్నారులలో కళల పట్ల ఆసక్తి పెంచి ప్రోత్సహిస్తున్న కళారాధన సాంస్కృతిక సంస్థ సేవలు నంద్యాల చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒత్తిడి తట్టుకుని ప్రశాంతంగా, మానసిక ధైర్యంతో విజయాలు సాధించాలంటే కళలు,క్రీడల పట్ల ఆసక్తి కలిగి పాల్గొనడం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు .దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ నెల రోజులపాటు పిల్లలకు ఉచితంగా వివిధ కళల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయం అన్నారు.తులసి రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు కళల పట్ల ఆసక్తిని పెంచడం అవసరమన్నారు.

కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు ,డాక్టర్ రవికిష్ణ, క్యాంపు కోఆర్డినేటర్ రంగనాథ్ మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాలు నిర్వహించడం ఇది 24వ సంవత్సరం అని ప్రతి ఏటా 300 నుండి 400 మంది బాలబాలికలకు 30 మంది శిక్షకులతో 20 రకాల అంశాలలో నెలరోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి శిక్షణానంతరం వారితో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని, ఇవి పూర్తి ఉచితంగా చేస్తున్నామని వీటికి సహకరిస్తున్న నంద్యాల వైద్యులకు, పట్టణ ప్రముఖులకి ధన్యవాదాలు తెలిపారు.
శిక్షణ ఇచ్చిన 32 మంది కోచ్ లకు అతిధులు జ్ఞాపికలు బహుకరించారు. శిక్షణ పొందిన 400 బాలబాలికలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సభానంతరం శిక్షణ పొందిన బాలబాలికలు ప్రదర్శించిన శాస్త్రీయ, ఆధునిక నృత్యాలు, శాస్త్రీయ, ఆధునిక గానాలాపన, వాద్య సంగీతం, పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కరాటే, తైక్వాండో ప్రదర్శనలు అహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్ , అన్నెం శ్రీనివాసరెడ్డి, పత్తి రంగనాథ్ ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ కార్యదర్శి శిరిగిరి రమేష్ కోశాధికారి మామిళ్ల నాగరాజు, కళారాధన సంయుక్త కార్యదర్శులు డిసిపి శర్మ, శేష ఫణి,సోమేశుల నాగరాజు, బాల అకాడమీ రవీంద్ర, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

# ఇంటి స్థలాల సమస్యలపై ఏమార్వో కు వినతిపత్రం:సీపీఐ



**మంత్రాలయం జూన్3(రిపబ్లిక్ న్యూస్):-**
భారత కమ్యూనిస్టు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోసిగి మండల సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కమిటీ పిలుపు మేరకు పేద మధ్యతరగతి ఇంటి స్థలాలు సమస్యలపై తాసిల్దార్ గారి ముందు ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యస్ వీరేష్ అధ్యక్షతన వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి ఎం గోపాల్ డిహెచ్పిఎస్ మండల నాయకులు ఓంకార్ స్వామి మాట్లాడుతూ మాట్లాడుతూ టిడిపి అధికారం లేకున్నా సమయంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మేము అధికారంలోకి వస్తే ఇల్లు లేని వారికి గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలం పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇచ్చి ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మజూరు చేస్తామని చెప్పడం జరిగింది అధికారం వచ్చి ఒక సంవత్సరం కావస్తుంది ఇప్పటివరకు పేదవాళ్లు స్థలం గురించి చెప్పడం లేదు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఐదు లక్ష రూపాయల మంజూరు చేస్తారని పేదవాళ్లు ఎదురు చూడడం జరిగింది ఎందుకు అనగంటే గత ప్రభుత్వము ఒక సెంటున్నరకి 1,80,000 సరిపోలేదని కట్టుకోలేదు గత ప్రభుత్వము చాలామందికి పేదవాళ్ళకి ఇంటి స్థలం 1,80,000 బిల్లు అయినట్లుగా చూపించడం ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు కానీ వీళ్ళకు స్థలము రాలేదు బిల్లు రాలేదు రికార్డు పరంగా అయితే ఇల్లు కట్టుకోలేదు కానీ ప్రభుత్వ అధికారులు మాత్రం రికార్డులో చూపిస్తున్నారు ఇలాంటి వాళ్ళని పరిశీలించి రాని వాళ్ళకి న్యాయం చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వము అధికారులు స్పందించి ఇల్లు లేని వాళ్ళకి గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలము పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని మరియు పైన ఉన్న సమస్యలపై పరిష్కరించాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలను ఇల్లు లేని వాళ్ళు అందర్నీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బి పరిశ్రమలు ఎం రఘు రైతు సంఘం నాయకులు తాయన్న ఈరన్న శ్రీనివాసులు వివిధ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మహానందీశ్వరస్వామి సన్నిధిలో ఏపీ ట్రాన్స్కో ఎస్ఈ పూజలు





**మహానంది, జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్):** మహానందీశ్వరస్వామి సన్నిధిలో సోమవారం రాత్రి ఏపీ ట్రాన్స్కో ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవారి దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి , మండల ఏఈ ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం, అమ్మవారికి అర్చన పూజల అనంతరం స్థానిక ఆశీర్వచన మండపంలో ఆయనను సన్మానించి స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.

## భక్తజనం మధ్య పల్లకిలో విహరించిన మహానందీశ్వరుడు





**మహానంది, జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్):** మహానందిలో సోమవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఆలయ ఇన్ స్పెక్టర్ పి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవదాని, అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాలి



**మహానంది, జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్):**
సోలార్ విద్యుత్ వినియోగంపై అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం చేయాలని నంద్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ ఆదేశించారు. మహానందిలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ యూనిట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. త్వరలో విద్యుత్ శాఖ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆయన వెంట మహానంది మండల ఏఈ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ వాటర్ డి.ఈ.వై. నాగభూషణం రెడ్డి కు వ్యతిరేకంగా

## సీ.ఐ.టీ.యూ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన ఆగ్రహ జ్వాలలు..








**నంద్యాల..జూన్ 02( రిపబ్లిక్ న్యూస్)**
సీ.ఐ.టీ.యూ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ వర్క్స్,స్ట్రీట్ లైట్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు మున్సిపల్ అధికారి వాటర్ డీ.ఈ.వై.నాగభూషణం రెడ్డి కి వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిషనదీక్షలు చేపట్టారు ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ వర్క్స్ వారు మాట్లాడుతూ ఇదివరకే కార్మికులైన కే.చంద్రశేఖర్,సీ.దేశ్ కిరణ్ కుమార్,ఓం.లక్ష్మయ్య, బీ.భాస్కర్ ఆచారీ, కే.దైవసహాయం, జీ.క్రిష్ణా ఇలా చాలామంది కార్మికులను అసభ్య పదజాలంతో మీడియా ముందు కూడా చెప్పలేని భాషలో మమ్మల్ని వేధిస్తూ ఇచ్చే చాలీచాలని జీతంతో రెక్కాడితే డొక్కాడని జీతం జీవిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులను చులకనగా చూస్తున్న మున్సిపల్ డీ.ఈ..వై. నాగభూషణ్ రెడ్డికి కార్మికులపై కమాండింగ్ లేకుండా ఉండాలని మేము నిరంతరం ప్రజలందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిత్యం పైప్ లైన్ రిపేర్లు చేస్తు, సమయానికి నీరు వదలడం చేసే మున్సిపల్ కార్మికులను అసభ్య పదజాలంతో ప్రవర్తిస్తున్నందున మానసికంగా గురవుతున్నామని ఇది వరకే కొంతమంది కార్మికులు ఆత్మహత్యకు పాల్పడి పై వరకు వెళ్లి మళ్లీ వెనక్కి రావడం జరిగిందని గుర్తు చేశారు.అదేవిధంగా పర్మినెంట్ ఉద్యోగులను కూడా మాట్లాడితే సస్పెండ్ చేయడం ఆరు నెలలు, నాలుగు నెలలు,మూడు నెలలు డ్యూటీలలోకి రాకుండా వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కార్మికులు. పైప్లైన్ రిపేర్లు చేసే వారికి అదనంగా అలవాటు లేని కట్టల పైన,కుంటల పైన కంప చెట్లను కొట్టమని ఆజ్ఞలు విధిస్తున్నారని అనుభవం లేక ఒక పైప్ రిపేర్ చేసే పెద్ద వయస్సు ఉన్న కార్మికుడిని కంప చెట్లు కొట్టమని ఆదేశించడంతో కంప చెట్లను కొట్టడానికి వెళ్లిన వయసు పైబడిన కార్మికుడు చేజారి గొడ్డలి కాలిపై పడడంతో కాలికి గాయం రావడం ఐదు కుట్లు పడటం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ వర్క్స్ స్ట్రీట్ లైట్ విభాగాలలో పనిచేస్తున్న కార్మికుల పట్ల మున్సిపల్ డి.ఈ వై.నాగభూషణం రెడ్డి నిర్లక్ష్యం అసభ్య పదజాలంతో మానసికంగా ఆర్థికంగా ఇబ్బంది గురి చేస్తున్నారని మగవారే కాకుండా ఆడవారానికి కూడా చూడకుండా అందర్నీ బాధ పెడుతున్నాడని ఇకపై ఎవరు కూడా విధులకు వెళ్లకుండా విధులు బహిష్కరిస్తామంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన దానికి పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారుల దేని సిఐటియు నాయకులు షేక్ మహమ్మద్ గౌస్ హెచ్చరించారు

## నవోదయం కార్యక్రమంలో భాగంగా

# నాటు సారా స్థావరాలపై ఆకస్మిక దాడులు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ జూన్ 2)**



ఈరోజు నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటుసార స్థావరాలు పై దాడులు నిర్వహించడం జరిగింది బంగారు పేటలో నాటు సారా తయారీకి ఉపయోగించు బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది. సుమారు 11 వందల లీటర్ల బెల్లం ఊట మరియు 110 లీటర్ల నాటుసారా ను ధ్వంసం చేయడమైనది. తదుపరి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది వారి వద్ద నుంచి సుమారు 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది . వారి వివరములు చాకలి రాధా నీలి షికారి రుక్మిణి నీలి షికారి సుగుణ లను అరెస్టు చేసి రిమాండ్కు పంపించడమైనది. అనంతరం గుడుంబాయి తండా మరియు గుమితం తండాలలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించి సుమారు 1100 లీ. నాటు సారాకు ఉపయోగించే బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది. మొత్తం 2200 లీటర్ల నాటసారా కు ఉపయోగపడు బెల్లం ఊట మరియు 110 లీటర్ల నాటు సారా ను ధ్వంసం చేయడం జరిగినది ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ ఎస్సైలు మధుసూదన్ ఇంద్రకిరణ్ తేజ మరియు సిబ్బంది ఈరన్న రాజు మధు సిబ్బంది పాల్గొన్నారు

# కర్నూలు నాల్గవ పట్టణ సిఐ, హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్...



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ జూన్ 2)**
కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధుసూధన్ గౌడ్ ను, కర్నూలు నాల్గవ పట్టణ హెడ్ కానిస్టేబుల్ రవి లను సోమవారం సస్పెండ్ చేస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.ఒక కేసు విషయంలో భాధితుని నుంచి రూ. 80 వేలు లంచం తీసుకుంటూ సిఐ, హెడ్ కానిస్టేబుల్ ఏసీబీ పోలీసులకు పట్టుబడి , అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సిఫారసుల మేరకు కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధుసూధన్ గౌడ్ ను, కర్నూలు నాల్గవ పట్టణ హెడ్ కానిస్టేబుల్ రవి లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# భక్తులతో కిటకిటలాడిన మహానంది

- ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన రద్దీ

- వివిధ విభాగాల ద్వారా లక్షలాది రూపాయల ఆదాయం





**మహానంది, జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్):**మహానంది ఆలయంలో సోమవారం భక్తజన సందడి నెలకొంది. వేసవి సెలవులు ముగుస్తుండటంతో పాటు పరమేశ్వరుడికి ప్రీతికరమైన సోమవారం అవడంతో మహానంది ఆలయం భక్తులతో పోటెత్తింది. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాది సంఖ్యలో వచ్చారు. భక్తులు శీఘ్ర దర్శనం, అభిషేకం, క్షీరాభిషేకం ఆర్జిత సేవా టికెట్లు కొనుగోలు చేసి గంటల తరబడి వేచి ఉండి శ్రీ కామేశ్వరీ దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలను భక్తిశ్రద్ధలతో చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న కోదండ రామాలయం, వినాయక నంది, గరుడ నంది ఆలయాలను సందర్శించారు. మహానంది దేవస్థానానికి వివిధ విభాగాల ద్వారా లక్షల రూపాయల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేరడం కోసం
# మరో పోరాటం చేయాలి

**ప్రభుత్వ పథకాల ఎంపికలో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి -తెలంగాణ జన సమితి నాయకులు సోమశేఖర్**

**తాండూరు 2 జూన్ ( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాటల ప్రకారం నేడు తెలంగాణలో ఉద్యమకారుల ఆకాంక్ష నెరవేరడం కోసం మరో పోరాటం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ జన సమితి నాయకులు సోమశేఖర్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తాండూరు పట్టణంలో గల జయశంకర్ సార్ విగ్రహం వద్ద తెలంగాణ విద్యావంతుల వేదిక ,తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు పూలమాలలు వేసి, నివాళులర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మరియు తెలంగాణ జనసమితి నాయకులు సోమశేఖర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, కార్పొరేట్ శక్తుల ఆధీనంలోకి ప్రభుత్వాలు పనిచేశాయనీ అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా గత ప్రభుత్వాలు ఇదే చేశాయని మండిపడ్డారు. తెలంగాణలో అపరమైన సహజ వనరులు తెలంగాణలో ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు మెరుగు పడవలసిన స్థితి ఉన్నా కూడా కొంతమంది రాజకీయ నాయకులు ఉద్యమ ద్రోహుల చేతిలోకి తెలంగాణ సంపద వెళ్లిపోయిందని అన్నారు. ఆనాటి తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాటలు ఇప్పుడు మనం గుర్తు చేసుకోవాలని అన్నారు. కేవలం తెలంగాణ బౌగోలికంగానే ఏర్పడుతుందని తెలంగాణ



ప్రజలకు మేలు జరగదని అన్నారు. ఉద్యమ ఆకాంక్షం నెరవేయడం కోసం మరో ఉద్యమం చేపట్టవలసి ఉంటుందని ఆయన ఆనాడు పిలుపు ఇచ్చారని గుర్తు చేశారు. నేను కూడా మనమందరం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొని రావాలని అన్నారు. ఉద్యమకారుల ఆకాంక్ష కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఆర్థికంగా నష్ట పోయి,తెలంగాణ కోసం విలువైన సమయాన్ని ప్రాణాలను సర్వస్వం కోల్పోయిన వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత తెలంగాణ ఉద్యమకారులకు ఇవ్వాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అపారంగా నష్టపోయిన ప్రాంతం ఈ తాండూర్ అని అన్నారు. ఇక్కడ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి అయ్యేవిధంగా ప్రభుత్వం చర్యలు



చేపట్టాలని అన్నారు. ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకమై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ విజయ్ కుమార్ , ప్రాంత అధ్యక్షులు పర్యాద రామకృష్ణ, ఉద్యమకారులు రంగారావు, కమల్ అత్తర్, బంటారం భద్రేశ్వర్, సిపిఎం నాయకులు శ్రీనివాస్, ఆర్టీసీ నాయకులు మరియు తెలంగాణ ఉద్యమకారులు గౌరీ శంకర్, సందీప్ ,సంజు, శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు

# పట్టణ సుందరీకరణ పరిశుభ్రత లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం ను ప్రారంభించిన ఎమ్మెల్యే**







**తాండూరు 2 జూన్ (రిపబ్లిక్ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి తాండూరు పట్టణ సుందరీకరణను సహకరించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తాండూరు మున్సిపల్ ఆధ్వర్యంలో 100రోజుల ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణాల అభివృద్ధి కోసం చేపట్టిన వందరోజుల కార్యక్రమం ఒక మార్పు . అభివృద్ధికి మలుపు అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి పౌరుడు పట్టణ సుందరీ కరణ కోసం భాగ్యస్వాములు కావాలని స్వచ్ఛతను పాటించాలని అన్నారు. మరోవైపు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి , మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి లు మున్సిపల్ అధికారు అధికారులు, మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలో మార్పు అభివృద్ధి ర్యాలీ తీశారు. అనంతరం ఇందిరా చౌక్ లో 100రోజుల మార్పు అభివృద్ధి పై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ పట్లోల రత్నామాల, మాజీ డి.పి.సి సభ్యులు నరసింహులు మాజీ కౌన్సిలర్లు నీరాజ, ప్రభాకర్, సోమశేఖర్, ప్రవీణ్ గౌడ్, బోయ రవి, జుబేర్ లాలా, డిలు ఏఈలు, మున్సిపల్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి యాదవ మహాసభ నాయకుల సన్మానం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,**
**జూన్ 02( రిపబ్లిక్ న్యూస్ )**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూ జే ( హెచ్ 143) అధ్యక్షునిగా ఎన్నికైన లక్కం మల్లేష్ యాదవ్ ను అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు ఆత్మీయంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్, కార్యదర్శి గాడేలా రాజు యాదవ్, జిల్లా యూత్ కార్యదర్శి కుంభం మహేష్ యాదవ్, బీనవేని మహేష్ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన బహుజనసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చందు

**అమరావతి 2 జూన్ 2025 (రిపబ్లిక్ న్యూస్):**



అమరావతి-రాష్ట్ర సచివాలయం లో, ఈ రోజు గౌరవ సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోల. బాలవీరాంజనేయ స్వామిని బహుజన రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు శ్రీ చందు అమరావతి రాష్ట్ర సచివాలయంలోని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించి, వినతి పత్రం అందించారు. 1.ఎస్సీ ఎస్టీ ప్రత్యేక పోలీస్ స్టేషన్ లకు డిఎస్పిలను త్వరత గతిన నియమించాలి.
2.రాబోయే విద్యా సంవత్సరంలో... ఎస్సీ, ఎస్టీ,బీసీ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి పౌష్టికాహారాన్ని అందించాలని తెలియజేయగా,సాంఘిక సంక్షేమ శాఖ ఆమాత్యులు వారు సంబంధిత శాఖలకు ఇప్పటికే తగు సూచనలు అందించాననంటూ,'సానుకూలంగా స్పందించడం మంచి పరిణామంగా భావిస్తూన్నామని బహుజన రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు శ్రీ చందు తెలియజేశారు.

# పట్టణ సుందరీకరణ పరిశుభ్రత లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**వికారాబాద్ జిల్లా 2జూన్ (రిపబ్లిక్ న్యూస్)**




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి తాండూరు పట్టణ సుందరీకరణను సహకరించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తాండూరు మున్సిపల్ ఆధ్వర్యంలో 100రోజుల ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణాల అభివృద్ధి కోసం చేపట్టిన వందరోజుల కార్యక్రమం ఒక మార్పు . అభివృద్ధికి మలుపు అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి పౌరుడు పట్టణ సుందరీ కరణ కోసం భాగ్యస్వాములు కావాలని స్వచ్ఛతను పాటించాలని అన్నారు. మరోవైపు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి , మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి లు మున్సిపల్ అధికారు అధికారులు, మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలో మార్పు అభివృద్ధి ర్యాలీ తీశారు. అనంతరం ఇందిరా చౌక్ లో 100రోజుల మార్పు అభివృద్ధి పై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ పట్లోల రత్నామాల, మాజీ డి.పి.సి సభ్యులు నరసింహులు మాజీ కౌన్సిలర్లు నీరాజ, ప్రభాకర్, సోమశేఖర్, ప్రవీణ్ గౌడ్, బోయ రవి, జుబేర్ లాలా, డిలు ఏఈలు, మున్సిపల్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తెలంగాణ తల్లి ఫోటో
# మర్చిపోయిన ప్రభుత్వ అధికారులు

**పాత ఫోటోతోనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యాలలా మండలంలో**

**తాండూరు 2 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
గత ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ తల్లి ఫోటోతోనే తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు ప్రభుత్వ అధికారులు దీనిపై పలు విమర్శలు వెల్లువెత్తాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ తల్లి ఫోటో పెట్టి జాతీయ జెండా ఆవిష్కరణ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యలాల్ మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో పుష్ప లీల అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీవో సమయాపాలన పాటించకుండా పాత తెలంగాణ తల్లి ఫోటో పెట్టి జెండా ఆవిష్కరణ చేయడంపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పలు రాజకీయ నాయకులు విమర్శలు చేశారు. నూతన



తెలంగాణ తల్లిని ఫోటోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరణ చేసి నూతన ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరనారకాలం అయిపోయింది. అయినా కూడా ప్రభుత్వ అధికారులు ఇలా పాత ఫోటో ఏర్పాటు చేసి జెండాను ఆవిష్కరణ చేయడంపై మండిపడ్డారు



విషయాన్ని తర్వాత గ్రహించిన ప్రభుత్వ అధికారులు మరో నూతన తెలుగు తల్లి ఫోటోలు ఏర్పాటు చేశారు దీంతో అక్కడ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు పలు రాజకీయ పార్టీ నాయకులు తెలంగాణ ప్రాంత అభిమానాలు ప్రభుత్వ అధికారులపై మండిపడ్డారు

# జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో
# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ అడ్లూరి**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు..ఈ సందర్భంగా మొదట అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి,పోలీస్ గార్డ్స్ ద్వారా గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం అధికారిక హోదాలో జాతీయ జెండాను ఆవిష్కరించి,ప్రభుత్వం తరపున సందేశాన్ని చదివి వినిపించారు. జగిత్యాల జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,,రాష్ట్ర ఏర్పాటులో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నామనీ,వారి త్యాగాలు మరువలేనివని,అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు అందించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని,భూ వివాదాలు లేని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. దాని అమలులో బాగంగా బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 865 దరఖాస్తులు తీసుకొని అందులో 199 అర్జీలను శాశ్వతంగా పరిష్కారం చేయడం జరిగిందని,యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాజీవ్ యువ వికాసం పేరుతో అన్ని వర్గాల యువతి, యువకులకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని, మొదటి విడతలో 50వేలు,లక్ష రూపాయల రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని,దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా వ్యవసాయ రంగంలో కొత్త ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని,అందులో భాగంగా జిల్లాకు చెందిన సుమారు 80వేల 515 మంది రైతులకు 721 కోట్ల 74 లక్షల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం రైతు భరోసా అందిస్తున్నామని, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా కింద భూమి లేని వారికి 12 రూపాయలను అందించడం జరుగుతుందని,అందులో భాగంగా జిల్లాకు సంబంధించి 684 వ్యవసాయ కూలీల కుటుంబాలకు గాను మొదటి విడతలో 6 వేల రూపాయల చొప్పున 41 లక్షల 4వేల రూపాయలను అందించడం జరిగిందని,ఇందిరమ్మ





ఇళ్లను ప్రతి నియోజకవర్గనికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని ,అందులో భాగంగా జిల్లాకు సంబంధించి 61 వేల 365 మంది దరఖాస్తులు చేసుకోగా అందులో 57 వేల 541 మంది అర్హత కలిగి ఉన్నారని,వారి ఇంటి నిర్మాణం పూర్తి చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, మహా లక్ష్మీ పథకం ద్వారా ఇప్పటి వరకు సుమారు 3 కోట్ల 11 లక్షల,64 వేల మంది మహిళలు లబ్ధి పొందటం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యంతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని,గృహ జ్యోతి ద్వారా జిల్లాలో 2024- 25 సంవత్సరంలో 2 లక్షల సర్వీసులకు గాను101.27 కోట్ల రూపాయలను సబ్సిడీ ద్వారా ప్రభుత్వం చెల్లించిందని,జిల్లా వ్యాప్తంగా 428 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 4 లక్షల 26వేల 202 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని,జిల్లాకు చెందిన 11వేల 641మందికి నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని,గురుకుల, కస్తూర్బా, మైనార్టీ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటుగా సన్నబియ్యంతో భోజనం పెట్టడం జరుగుతుందని,500 లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ప్రభుత్వం నిర్ణయం మేరకు జిల్లాకు చెందిన 2లక్షల 89వేల725 గ్యాస్ కనెక్షన్లకు సిలిండర్ సరఫరా చేయడం జరుగుతుందనీ, స్త్రీ శిశు,దివ్యాంగులు



మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ నుండి అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు గుడ్లు,పాలు ఇవ్వడం,సంవత్సరం లోపు పిల్లలు పోషకాహారం అందిస్తున్నామని,జిల్లాలో మున్సిపల్ వర్డ్ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి 198 మంది పిల్లలకు 4 వేల రూపాయలు అందించడం జరుగుతుందని,మాదక ద్రవ్యాల నివారణ పైన అబ్కారీ శాఖ అధికారులు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని,జిల్లాలో 517 అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి అక్కడ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని, జూన్ మొదటి వారంలో పాఠ్య పుస్తకాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని, విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంతో పాటు,వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శిక్షణతో పాటు అవసరమైన పుస్తకాలు అందిస్తున్నామని,జిల్లాలో 548ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం,401 కోట్ల రూపాయల పెట్టుబడితో 961 పరిశ్రమలను నెలకొల్పడం జరిగిందని దీని ద్వారా 1511 మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని,ఇటీవల వెల్లడించిన 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో 98.20శాతం ఉత్తీర్ణులై రాష్ట్రంలో జిల్లాను 4వస్థానాన్ని సాధించడం అభినందనీయమని తెలిపారు.

# పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల ఇళ్ల స్థలాలివ్వాలి..

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ..






**నంద్యాల..జూన్02(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలోని పేద ప్రజలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలివ్వాలని, ఇంటి నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేవరకు సిపిఐ పార్టీ పోరాటం ఆగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె. రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలో గృహ లబ్ధిదారులతో కలిసి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ స్థానిక టేక్కే మార్కెట్ యార్డ్ నుండి ఎంఆర్ఓ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎంఆర్ఓ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నేడు అన్ని మండల కేంద్రాల వద్ద ఇంటి స్థలాలిచ్చి ఇళ్ల నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలంటూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 12వ తేదీ నాటికి ప్రస్తుత ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుంటుందని కానీ ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏవైతే హామీలు ఇచ్చిందో వాటిని అమలు చేయాలని లేకుంటే వామపక్ష పార్టీలతో పాటు కలిసి వచ్చే అన్ని పార్టీలతో ముందుకు వెళతామన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేవలం సెంటు, సెంటున్నర ఇంటి స్థలాలు 30 లక్షల మందికి ఇస్తామని చెప్పి ఎవరికీ ఇవ్వలేదని రామకృష్ణ ఆరోపించారు. రాష్ట్ర క్యాబినెట్లో తీర్మానం చేసి కూడా నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఇవ్వకపోవడం ఏంటని ఆయన నిలదీశారు. సూపర్ సిక్స్ పథకాల హామీ ఏమైందని, తొలి సంతకం డీఎస్ సిపై చేసి ఇప్పటివరకు డీఎస్సీ నిర్వహణ చేయలేదని ఆయన ఆరోపించారు. దాదాపు ఆరు లక్షల మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తుంటే 16,000 టీచర్ పోస్టులు ఇప్పుడు వదిలారని, అది కూడా ఈ నెల 6 నుండి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తల్లికి వందనం పేరిట ప్రతి ఇంట్లో ఇద్దరు, ముగ్గురు ఉంటే కూడా ఇస్తామని చెప్పి ఇంతవరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని, ఉచిత బస్సు హామీ ఏమైందని నిలదీశారు. ఇంట్లో ఉన్న ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు వేస్తానన్న హామీని సీఎం చంద్రబాబు మరిచినట్లున్నారని ఆయన గుర్తు చేశారు. ఇంతవరకు ఆ హామీ ఊసే ఎత్తలేదన్నారు. నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు ఇస్తామన్నారని అది కూడా ఇంతవరకు అమలు చేయాలేదన్నారు. వీటన్నిటిపై ప్రభుత్వాన్నిసిపిఐ పక్షాన నిలదీస్తామన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయంటూ బియ్యం వాహనాలను నిలిపివేసి తిరిగి రేషన్ షాపుల్లోనే బియ్యం వేస్తున్నారని, రేషన్ కు బదులు డబ్బులు ఇవ్వడం మంచి పద్ధతికాదని, తెలంగాణలో మాదిరి రాష్ట్రంలో కూడా రేషన్ షాపుల్లో సన్నబియ్యం వేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇళ్లు లేని 13 వేల మంది లబ్ధిదారులను గుర్తించారని, కానీ ఇంతవరకు ఎవరికి ఇంటి స్థలాలు కానీ, ఇల్లు కానీ ఇవ్వలేదని, గతంలో తాము సచివాలయాల్లో ఇళ్ల స్థలాల కోసం 2470 మందికి దరఖాస్తు చేయుంచామని, వారికి ఇంటి స్థలాలు వచ్చే వరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకన్న, రాధాకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, నాయకులు సోమన్న, భార్గవ్, డి. శ్రీనివాసులు, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

## నిరుపేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి -ఎస్ మునెప్ప సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి





**కర్నూలు ప్రతినిధి జూన్ 02(రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీల అమలు చేసి నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప డిమాండ్ చేశారు
సోమవారం నాడు సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కర్నూలు తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బీసన్న అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా మునెప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాల నిర్మాణం కోసం కేటాయించి 5 లక్షల రూపాయలు నిర్మాణానికి మంజూరు చేస్తామని హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఆర్థిక సహాయం, చదువుతున్న విద్యార్థులకు అమ్మకు వందనం పేరుతో ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అదేవిధంగా 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి నెలకు ?3000 వీటితోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , నెలకు 1500 రూపాయలు , మూడు గ్యాస్ ఉచిత సిలిండర్లు ఇస్తామన్న హామీలు అమలు నోచుకో పోవడం పట్ల సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. అమరావతి పోలవరం నిర్మాణాలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులను కేటాయించి ఇతర ప్రాంతాల అభివృద్ధి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కార్పొరేటు వ్యక్తులకు ఎకరా 99 రూపాయల కు లీజుకు ఇస్తూ మరోవైపు నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఎందుకు ఇవ్వడం లేదని, నిరుపేదలు అంటే ఇంత నిర్లక్ష్యమా ఆగ్రహం వ్యక్తం చేశారు, అదేవిధంగా గతంలో టిడిపి ప్రభుత్వం పెద ప్రజల నుండి టిడ్కో గృహాలకు డిడీలు తీసుకున్నారు కానీ ఇప్పటివరకు లబ్ధిదారులకు టిడ్కో గృహాలు ఇవ్వలేదని ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం వెంటనే టిడ్కో గృహాలలో మౌలికమైన సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అమ్మకు వందనం ఇవ్వకుండా ఒక సంవత్సరం కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికలకు ముందు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉండాలి నన్ను గెలిపిస్తే రాష్ట్రంలో సంపద సృష్టించి సూపర్ సెక్స్ పథకాలు అమలు చేస్తానని హామీ ఇచ్చి తీరా అధికారం చేపట్టిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే భయమేస్తుందని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని మరి 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తికి హామీ ఇచ్చేటప్పుడు తెలియదా ఇంత ఖర్చవుతుంది అని ప్రశ్నించాడు అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారం చేపట్టిన తర్వాత మాటలతో ప్రజలను మభ్య పెట్టడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అయితే చంద్రబాబు విధానాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా సీఎం భయమేస్తుందని చెప్పడం , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని నెత్తికెత్తుకొని ప్రజల యోగక్షేమాలను విస్మరించడం సరికాదని వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వో వినతి పత్రం సమర్పించారు . తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాలకు నిప్పు.. ప్రజారోగ్యానికి ముప్పు

## నిరుపయోగంగా డంపింగ్ యార్డులు -కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

**బండి ఆత్మకూరు, జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్ ):** గ్రామాల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్కు తరలించాల్సి ఉండగా బండి ఆత్మకూరు మండలంలో మాత్రం వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ నిప్పు పెట్టి ప్రజారోగ్యానికి ముప్పు తెస్తున్నారు. కొరవడిన జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కారణంగా గ్రామాల్లో ఇంటికి తిరిగి సేకరించిన చెత్తను గ్రామ శివారులో రహదారుల పక్కన, పలుచోట్ల జనావాసాల మధ్యనే పడేస్తున్నారు. మండలంలోని లింగాపురం గ్రామంలో స్థానిక మినరల్ వాటర్ ప్లాంట్ , జి సి పాలెం రహదారి పక్కనే చెత్త వేయడం,దానిని తరచూ దహనం చేయడం వల్ల పొగ కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. అంతేకాకుండా పేరుకుపోయిన చెత్తాచెదారంతో దుర్వాసన వెదజల్లడం,దోమలు వ్యాప్తి చెందడం వాటి సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చెత్త నుంచి సంపద సృష్టించే విధానానికి ఇక్కడి అధికారులు మంగళం పాడారు.తడి, పొడి చెత్తను వేరు చేయడం,వాటిని పునర్వినియోగంలోకి తేవడంపై పాలకులు,అధికారుల్లో చొరవ కరువైంది.ఈ


లింగాపురంలో పేరుకుపోయిన చెత్త, చెదారం


జనావాసాల మధ్య తగలబెట్టిన చెత్త దృశ్యాలు

నేపథ్యంలో వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ముప్పు వస్తోంది. మరోవైపు ఇప్పటికే రూ.లక్షలు ఖర్చుతో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రాలు వృథాగా పడి ప్రసాదం దుర్వినియోగం అయినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదకరమైన వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో వాటి నుంచి వెలువడుతున్న పొగతో ప్రజలు రోగాల బారిన పడి ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కొందరు కేన్సర్ తదితర భయంకరమైన వ్యాధులకు గురవుతున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన పంచాయతీ సెక్రెటరీ పట్టణాల్లో నివాసం ఉండడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ సెక్రటరీలకు ఆదేశాలు ఇవ్వాల్సిన అధికారులు సైతం వారు పంపే ఫోటోలు చూసి అంతా బాగుందన్నట్టు సర్టిఫికెట్ ఇవ్వడంతో గ్రామీణ ప్రాంతాల్లో అధికార యంత్రాంగం వారి ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ రోడ్డు వెంట చెత్త వేయడం, నిప్పు పెట్టడం వంటి పనులు చేస్తున్నారని బండి ఆత్మకూరు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రూ లక్షలాది రూపాయలతో నిర్మించిన సాలీడు వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్లను వాడుకోలోకి తెచ్చి చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పాములపాడులో ప్రోటోకాల్ ఉల్లంఘన

### - గ్రామ సర్పంచ్ కు పిలవకుండా రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ

### -వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలలి - గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ

### -తహసిల్దార్-జి.సుభద్రమ్మ కు వినతి పత్రం సమర్పణ.



**పాములపాడు జూన్ 2 రిపబ్లిక్ న్యూస్:-**
మండల కేంద్రమైన పాములపాడులో రేషన్ డీలర్లు జూన్ -1వ తేదీన ఫోటో కాల్ ప్రకారం గ్రామ సర్పంచ్ కు పిలవకుండా బియ్యం, సరుకులు పంపిణీ చేశారని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ ఈరోజు స్పందన(గ్రీవెన్స్) కార్యక్రమంలో పాములపాడు తహసిల్దార్-జి.సుభద్రమ్మకు తన కుమారులు మేకల.రాజశేఖర్, మేకల.విజయ్ కుమార్ లతో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటింటి వాహనాలు రద్దుచేసి, ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ డీలర్ల చౌక దుకాణాల ద్వారా ప్రజలు సరుకులు నెలలో ఎప్పుడు వెళ్లినా కూడా తీసుకోవడానికి వీలుగా మార్చడం జరిగిందని అన్నారు. జూన్ ఒకటవ తేదీ గ్రామ సర్పంచుల ద్వారా, ఎమ్మెల్యేల ద్వారా, అధికారుల ద్వారా ప్రారంభోత్సవం చేయాలని ఉత్తర్వులు ఉన్నా కూడా, ఆ ఉత్తర్వులను దిక్కరించి పాములపాడు డీలర్లు వాళ్లే పంపిణీ చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. నేను కేవలము దళిత సర్పంచును కాబట్టి నా మీద వాళ్లు వివక్ష చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. నందికొట్కూరు నియోజవర్గంలోని, అన్ని మండలంలో ఉన్న గ్రామాలలో డీలర్లు సర్పంచుల ద్వారా ప్రారంభం చేస్తే, ఇక్కడ మండల కేంద్రంలో ఆయన పాములపాడు లో నాకు పిలవకుండా ఫోటో కాలనీ ధిక్కరించారని, కనుక వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాన్ని, అధికారులను కోరుచున్నానని అన్నారు. ఈ పాములపాడు మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ - డి.ఖాజాబి, సర్వేయర్లు, వీఆర్వోలు, తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన

## వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు



**పాములపాడు జూన్ 2 రిపబ్లిక్ న్యూస్:-**
మండల కేంద్రమైన పాములపాడులోని, రెవెన్యూ కార్యాలయంలో వేంపెంట గ్రామానికి చెందిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు, టేకూరి శ్రీనివాసులు మరియు కార్యకర్తలతో కలిసి తహసిల్దార్ జి.సుభద్రమ్మ , ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్,ఎస్సై- కే.సురేష్ బాబు,ప్రాథమిక వైద్యశాల డాక్టర్ ఈవి.నాగలక్ష్మిదేవి,ఆర్ఐ-డి.ఖాజాబి లను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం చేతికిచ్చి శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాములపాడు మండల తహసిల్దార్ జి.సుభద్రమ్మ ,ఎంపీడీవో- ఎన్. చంద్రశేఖర్,ఎస్సై- కే.సురేష్ బాబు,పీహెచ్సీ వైద్యాధికారిణి- ఈవీ.నాగలక్ష్మి దేవి,రెవెన్యూ ఇన్స్పెక్టర్-డి.ఖాజాబి లు మాట్లాడుతూ వేంపెంట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు టి.కృష్ణుడు,గ్రామ మాజీ సర్పంచ్ టీ.రామసుబ్బమ్మల కుమారుడు టేకూరి నాగేశ్వరరావు తన సొంత గ్రామం నుండి పేదలకు అన్నదానం, బట్టల పంపిణీ, ఆర్థిక సహకారం చేయడం, హెల్త్ క్యాంపులు నిర్వహించడం, ఎవరైనా చనిపోతే వారి కుటుంబాలకు నేనున్నానని భరోసా ఇస్తూ దహన సంస్కారాలకు ఆర్థిక సహకారం చేయడం, ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి చేదోడు వాదోడుగా ఉండడం, కోరిక ఉండి దైవదర్శనాలకు వెళ్లలేని వేల మందిని వాహనాలలో అన్ని ఖర్చులు పెట్టి తీసుకెళ్లి, దర్శనాలు చేయించి మళ్లీ సొంత ప్రాంతాలకు చేర్చడం వంటి అనేక సమాజ సేవా కార్యక్రమాలు సింగపూర్ దేశం వరకు విస్తరించి తెలుగువారి అభ్యున్నతికి విశేష కృషి చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. చాలామంది ధనవంతులు ఉన్నా కూడా సహాయం చేసే సేవా గుణం ఉండదన్నారు. ఆయన మన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల తెలుగువారి కోసం దేశ విదేశాలలో కుల మతాలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా మతసామరస్యంతో, మానవత్వంతో చేస్తున్న సమాజ సేవలను గుర్తించి సింగపూర్ తెలుగు సమాజం సంఘానికి ఉపాధ్యక్షుడిగా నియమించడం, ఆయన మానవ హక్కుల కోసం కృషిచేస్తున్నందుగాను ప్రపంచ దేశాలు, గౌరవ డాక్టరేట్ ను, వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డును, ఇంకా దేశ, విదేశాలలో చాలా పురస్కారాలు ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు సేవలను కొనియాడుతూ, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మల్లికార్జున,కార్యకర్తలు బోనపల్లె వినయ్ కుమార్,రాజేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ


వృద్ధుని ఇంటి వద్దకు వెళ్లి రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న విఆర్ఓ.

**బండి ఆత్మకూరు, జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పాత పద్ధతిలోనే పంపిణీ చేయాలని సంకల్పించడంతో అందుకనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని జి.సి పాలెం గ్రామంలో వీఆర్వో ఈశ్వర్ రేషన్ దుకాణం ప్రారంభించి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. ఆయనే నేరుగా వృద్ధులు, వికలాంగుల ఇంటి వద్దకే వెళ్లి రేషన్ బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కంచర్ల చిన్న లింగారెడ్డి సూచన మేరకు స్థానిక టిడిపి నాయకులు షఫీ ఉల్లా, సామెల్ ,చంద్రపాల్, మునీరు మధు, షేక్షాన్ భాష, గోపాల్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్




**ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి, జూన్ 2 (రిపబ్లిక్ న్యూస్)**
జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో భాగంగా 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 2 విడతల్లో సెలెక్షన్ పరీక్షను పూర్తి చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు.
**అప్లికేషన్ ప్రాసెస్** ముందుగా జవహర్ నవోదయ అధికారిక వెబ్ సైట్ **https://cbseitms.rcil.gov.in/nvs**లోకి వెళ్లి.హోమ్ పేజీ కనిపించే **JNVST** ఆరో తరగతి రిజిస్ట్రేషన్ (2026-27) లింక్ పై క్లిక్ చేయాలి.ముందుగా ప్రాథమిక సమాచారాన్ని నమోదు చేయాలి.ఆపై పూర్తివివరాలను ఎంట్రీ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి.రిజిస్ట్రేషన్ వివరాలతో అకౌంట్ లోకి లాగిన్ అవ్వాలి. ఇక్కడ దరఖాస్తు ఫారమ్ ను పూర్తి చేయాలి.చివరగా సబ్మిట్ పై క్లిక్ చేస్తే అప్లికేషన్ ప్రాసెస్ పూర్తవుతుంది.తదుపరి అవసరాల కోసం రిజిస్ట్రేషన్ కాపీని జాగ్రత్తగా ఉంచుకోవాలి**పరీక్ష ఎప్పుడంటే** ఏపీ,తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో డిసెంబర్ 13, 2025వ తేదీన ఎగ్జామ్ జరుగుతుంది. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 01.30 గంటల వరకు నిర్వహిస్తారు. ఇక జమ్మూ కశ్మీర్ సహా పలు పర్వత ప్రాంత రాష్ట్రాల్లో 2026 ఏడాదిలో ఏప్రిల్ 11వ తేదీన జరగుతుంది.

# జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మలేరియా మాసోత్సావాలను విజయవంతం చేయండి

## క్షయ నిర్మూలనపై అందరికీ అవగాహన కల్పించండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, జూన్, 02, రిపబ్లిక్ న్యూస్ :-** మలేరియాను నిర్మూలన కోసం జూన్ 1వ తేది నుంచి 30వ తేది వరకు నిర్వహించే మాలేరియా నివారణ మాసోత్సావాలు విజయవంతం చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం మాలేరియా నివారణ మాసోత్సావాలు, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మలేరియా నివారించడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మలేరియా నివారణ మాసోత్సావాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, వైద్యాధికారులు అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి గుంతల్లో, పాత టైర్లలో, నిరుపయోగంగా ఉన్న కూలర్లలో నీరు నిల్వ




ఉండకుండా చూడాలన్నారు. మలేరియా ప్లాస్మోడియం పరాణజీవి మంచి నీటిలో పుట్టే అవకాశం ఉన్నందున ఎక్కడా మంచి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక టీ కప్ నీటిలో కూడా మలేరియా జీవి పుట్టే అవకాశం ఉందని అందుకు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వెక్టార్ హైజీన్ యాప్ లో ఎఎన్ఎంలు అపరిశుభ్రంగా ఉన్న ఫోటోలు అప్లోడ్ చేయడం జరుగుతుందని వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత సిబ్బంది పరిష్కరించేలా చూడాలన్నారు. ఎంఎల్హెచ్పి సిబ్బంది నిర్వహిస్తున్న హెచ్2ఎస్ నీటి పరీక్షలను ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ సెక్రటరీ సమన్వయం చేసుకుంటూ అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియాను పూర్తి స్థాయిలో




నివారించడానికి గాను అన్ని పిహెచ్సి కేంద్రాల్లో ర్యాపిడ్ కిట్లు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.క్షయ నిర్మూలనకు సంబంధించి రాష్ట్రంలో 2030 నాటికి క్షయ నిర్మూలన లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల మందికి టిబి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో వెయ్యి మందికి నిర్ధారణ కాగా వారికి అవసరమైన వైద్య సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి టి. బి. ముక్త్ అభియాన్ కార్యక్రమం ద్వారా టీబీ కేసులను గుర్తించి, చికిత్స అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయ క్షయ, మలేరియా నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# జిల్లాలో 6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమానికి నమోదు

## అన్ని కళాశాలల విద్యార్థుల నమోదు చేయించండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, జూన్, 02 , రిపబ్లిక్ న్యూస్ :-** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదయ్యారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర-2025పై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదు అవ్వడం జరిగిందన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 8 లక్షలుగా నిర్ణయించిన నేపథ్యంలో ఇంటర్మీడియట్, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్




విద్యార్థులను యోగాంధ్ర యాప్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకే జిల్లా స్థాయి, మండల స్థాయి ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన ట్రైనర్లకు ఒక్కొకరికి 50 మందిని కేటాయించడం జరుగుతుందని వారికి మూడు రోజుల్లో మూడు విడతలుగా శిక్షణ పూర్తి చేయాలని నోడల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఇప్పటి వరకే గెలుపొందిన వారిని మండల స్థాయికి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత నెల 31వ తేదీన శ్రీశైలం మహాక్షేత్రంలో 1500 మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా మహానందిలో 7వ తేదిన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన 75 సం.లు పైబడిన వారిని కూడా యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా జూన్ 16వ తేదీన జిల్లాలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించండి

### జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ఏర్పాట్లు చేయండి
### పీఎం సూర్యగర్ రిజిస్ట్రేషన్స్ పెంచండి
### పిజిఆర్ఎస్ కు 220 దరఖాస్తులు
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల ప్రతినిధి, జూన్ 02, రిపబ్లిక్ న్యూస్ :-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజాకుమారి మాట్లాడుతూ ప్రజలనుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రీఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు విఐపి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సీఎం కార్యాలయ ఫిర్యాదులను కూడ పరిష్కరించడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఈ నెల 5వ తేదీ నుండి ప్లాస్టిక్ రహిత వినియోగాన్ని ప్రారంభించాలని సూచించారు. అటవీశాఖ సహకారంతో జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటడంతో పాటు ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలను విస్తృతం చేసి జిల్లాలో పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలన్నారు. పీఎం సూర్య ఘర్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ అధిక సంఖ్యలో నమోదయ్యేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోర్టల్ లో వచ్చిన దరఖాస్తుల్లో 400 దరఖాస్తులకు అనుమతులు మంజూరు అయ్యాయని సంబంధిత దరఖాస్తుదారులకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. జనాభా నిర్వహణలో భాగంగా యువత, చంటి పిల్లల గణనీయ పెంపుదలకు ప్రభుత్వం సూచించిన తొమ్మిది ప్రశ్నలన్నిటిని క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు**

బేతంచర్ల మండలం సీతారామపురం గ్రామానికి జి.వెంకటేశ్వర్లు తనకు సర్వే నెం.649/ఎలో మూడు ఎకరాల పొలం ఉందని సదరు పొలాన్ని ఆన్లైన్ లో నమోదు చేయించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు.

గోస్పాడు మండలం జిల్లెల గ్రామానికి చెందిన బి.రాజేష్ కుమార్ తనకు గ్రామంలో 1.51 సెంట్ల భూమి ఉందని రీసర్వే చేసిన సమయంలో సదరు భూమిని 1.19 సెంట్లగా చూపడం జరిగిందని, మిగతా భూమిని కూడా రీసర్వే చేయించిన ఆన్లైన్ లో నమోదు చేయించగలరని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

నంద్యాల జిల్లా సాయిబాబా నగర్ కు చెందిన పి.లక్ష్మీదేవి తన భర్త ఆర్మీలో పనిచేసినందుకు గాను బనగానపల్లెలో సర్వే నెం.157/1లో 3 ఎకరాల భూమి భూమి ఇవ్వడం జరిగిందన్నారు. సదరు భూమిని కొంత మంది అక్రమంగా తమ పేరు మీద వ్రాయించుకున్నారని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యల నీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# మిడ్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగలూటి గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

### 18 క్వార్టర్ బాటిళ్ల,16 మోటార్ సైకిళ్ళు, ఒక ఆటో స్వాధీనం
### మిడ్తూరు సబ్ ఇన్స్పెక్టర్

**నంద్యాల క్రైం, జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్):** మిడ్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగలూటి గ్రామం నందు సోమవారం నందికొట్కూర్ రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సబ్-ఇన్స్పెక్టర్ ఓబులేసు, స్థానిక పోలీసులు క్యూఆర్టీ సిబ్బంది బృందాలుగా ఏర్పడి నేటి తెల్లవారుజామున నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మిడ్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను నివారించడమే లక్ష్యంగా, గ్రామాలలో ఎలాంటి గొడవలు



అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం 18 క్వార్టర్



బాటిళ్లను, సరైన ధ్రువపత్రాలు లేని 16 మోటార్ సైకిల్ లను ఒక ఆటో స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఓబులేసు, తిరుపాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ లో న్యూక్లియస్ విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

**నంద్యాల, జూన్ 2 ,రిపబ్లిక్ న్యూస్ ::** జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం జరిగింది. న్యూక్లియస్ కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురలీధర్ రెడ్డి మాట్లాడుతూ.. న్యూక్లియస్ కళాశాల నుండి ఓసీ క్యాటగిరిలో అనీషా తబసుమ్ 10280 ర్యాంకు అలాగే ఎస్సీ కేటగిరీలో ఎస్ లికిత్ 1145 ర్యాంకు, టి. ప్రదీప్ 2949 (ప్రిపరేటరీ ర్యాంక్), కే. సతీష్ 4610 (ప్రిపరేటరీ ర్యాంక్), ఎస్ అమూల్య 5486 (ప్రిపరేటరీ ర్యాంక్), ఐఐటీ ర్యాంకులు సాధించడం జరిగింది అని తెలిపారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలోనూ న్యూక్లియస్ కళాశాల నుంచి పలువురు నిట్ లో సీట్లు సాధించే అవకాశం ఉంది అని, అలాగే రాబోయే నీట్ ఫలితాలలోనూ 'కీ ' పరిశీలించిన తర్వాత న్యూక్లియస్ కళాశాల నుంచి 5 మెడికల్ సీట్లు సాధించే అవకాశం ఉంది అని తెలిపారు.ద




# సంక్షేమ పథకాల నగదు బదిలీకి ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, జూన్, 02, రిపబ్లిక్ న్యూస్ :-** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం పోస్టల్ బ్యాంకు ఖాతాలకు ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఎన్పిసిఐ లింకేజ్ పోస్టల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ ను అనుసంధానం, ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు ఎన్పిసిఐ మ్యాపర్ లో ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. అయితే మన రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి వారి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా గత సంవత్సరంలోనే %+టాబొ% డిపార్ట్మెంట్, పోస్టల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించడం జరిగిందన్నారు. ఇంకా లబ్ధిదారుల్లో చాలా మందికి ఆధార్ అనుసంధానం కావాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ను సచివాలయ సిబ్బంది, అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీలోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్పిసిఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బందులేకుండా అందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ ఆధార్ సీడింగ్ జరిగిన ఐపిపిబి ఖాతాలో జమ కాబడిన పథకాల నగదును ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్ లకు లింక్ చేసుకుని ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ సౌకర్యం కలదని తెలిపారు. అందుకు ఆధార్ సీడింగ్ (ఎన్పిసిఐ మ్యాపింగ్) కానీ వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టు ఆఫీసు ను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలకు సిద్ధంగా ఐపిపిబి అకౌంట్ కు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 105 ఫిర్యాదులు

## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




**నంద్యాల క్రైం, జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 105ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబ సమస్యలు అత్తారింటి వేధింపులు మొదలగునవి ఉన్నాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.




printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ఈనెల 4వ తేది “వెన్నుపోటు దినోత్సవాన్ని” విజయవంతం చేయండి...

## ఎమ్మెల్సీ, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకురాలు కల్ప లతా రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష

**నంద్యాల, జూన్ 2 ,రిపబ్లిక్ న్యూస్**
వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల నాలుగవ తేదీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్ప లతా రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష నంద్యాల జిల్లా ప్రజలకు వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం నంద్యాల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కార్యాలయంలో వెన్నుపోటు దినోత్సవ వాల్పోస్టర్ ను వీరు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..

నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకు రాలు ఎమ్మెల్సీ కల్ప లతా రెడ్డి మాట్లాడుతూ.... వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 4వ తేదీ “వెన్నుపోటు దినోత్సవాన్ని” నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయక ప్రజలను మోసం చేశారని, సాధ్యం కానీ హామీలను ఇచ్చి వాటిని అమలు చేయక ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితులలో వైఎస్ఆర్ పార్టీ ప్రజలకు అండగా నిలిచి ప్రజల గొంతుకగా మారి ప్రజల తరపున కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి అనేక రంగాలను నిర్వీర్యం చేశారని, ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో వైఫల్యం చెందారని విమర్శించారు.

ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా మాట్లాడుతూ.... ఈ నెల 4వ తేది




“వెన్నుపోటు దినోత్సవ” కార్యక్రమాన్ని నంద్యాల పట్టణంలోని ఉదయానంద రెసిడెన్సి నుండి ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీగా తరలి వెళ్ళి జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు చేరుకొని ప్రజల సమస్యలను, వినతులను జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు ఏడాదికావస్తున్న ప్రజలకు చేసిన మంచి ఎక్కడ కనిపించడం లేదని అన్నారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన నైజాన్ని మరోసారి బహిర్గతం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన మంచి పనుల కంటే చంద్రబాబు నాయుడు మరింత మంచిని, ఎంతో మేళ్లను చేస్తారని నమ్మి ఓట్లను వేసి అధికారం కట్టబెట్టారని, నేడు మోసపోయారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అనేక మందిని వెన్నుపోటు పొడిచారని..అదే పంథాలో రాష్ట్ర ప్రజలను కూడా వెన్నుపోటు పొడిచారని పేర్కొన్నారు. ఇలా అనేక తప్పిదాలు చేసిన చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజల ముందు ఎండగట్టేందుకు “వెన్నుపోటు దినోత్సవాన్ని” నిర్వహించి ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మార్కెడ్ చైర్మన్ పి.పి.నాగిరెడ్డి, ప్రహ్లాద రెడ్డి, దొడ్డ అంజి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, ఎంపీపీ లు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, జిల్లా జనరల్ సెక్రటరీ సోమశేఖర్ రెడ్డి, జిల్లా స్పోక్ పర్సన్ అనీల్ అమృత రాజ్, వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీలు హరి ప్రసాద్, శివ నాగిరెడ్డి, జిల్లా కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ టీవీ రమణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, డిస్ట్రిక్ట్ డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ డా.సుబ్బా రెడ్డి, నంద్యాల లీగల్ సెల్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి, స్టేట్ విమెన్స్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ డా. శశికళ రెడ్డి, కౌన్సిలర్స్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆరు లక్షల ఎకరాల లక్ష్యాన్ని నీరుగార్చారు

### కాంక్రీట్ వేయడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమీ

### బెడ్డింగ్ వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటుతాయ

### 9న తోపుదుర్తి గ్రామంలో వేలాదిమంది రైతులతో దీక్ష

### పంపనూరు వద్ద హంద్రినివా కాంక్రిట్ పనుల పరిశీలన

### రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం, రాప్తాడు జూన్ 2 :**
తెలుగుదేశం పార్టి అధికారంలోకి వచ్చిన ప్రతిసారి కరువును వరంగా భావిస్తారని రాప్తాడు మాజి ఎమ్మెల్యే,నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. ఆత్మకూరు మండలం పంపనూరు వద్ద హంద్రినివా కాంక్రిట్ పనుల సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రినివా కాలువలో కాంక్రీట్ బెడ్డింగ్ వేయడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోతాయని మొత్తుకొని చెబుతున్నా పట్టించుకోవడం లేదు. 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ఉద్దేశంతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ హంద్రినివాను తీసుకొచ్చారు. 2015లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా ఈ 6 లక్షల ఎకరాల ఆయకట్టును రద్దు చేస్తూ జీఓ తెచ్చి నిర్వీర్యం చేశారన్నారు టిడిపి అధికారంలోకి వచ్చిన ఆరోజుల్లోనూ హంద్రినివా అనేది కాంట్రాక్టర్లకు స్వర్గధామంలా మారిందనీ మిగులు పనులను 10, 12 రెట్లు అంచనాలు పెంచుకుని దోపిడీ చేశారు. ఈ ప్రాంత రైతుల పేరుతో దోపిడీ చేయడం వారికి అలవాటనీ ఇప్పుడు చూస్తే శాశ్వతంగా రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారన్నారు. పిల్లకాలువల ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యాన్ని నీరుగార్చి చెరువులకు మాత్రమే నీళ్లిచ్చారు. వైఎస్ జగనన్న వచ్చిన తర్వాత 63 టిఎంసిల కాలువగా మార్చారు. ఈ క్రమంలో మాల్యాల నుంచి వెడల్పు చేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. అనంతరం గాజులదిన్నె ప్రాజెక్ట్‌కు 3 టిఎంసిలు ఇచ్చి కర్నూలు దాహార్తిని తీర్చాలి, డోన్ ప్రాంతంలో 63 చెరువులకు రెండు టిఎంసిలను లిఫ్ట్ఇరిగేషన్ ద్వారా కేటాయించారు. శింగనమల చెరువుతో పాటు ఆ ప్రాంతంలోని చెరువులకు 2.3 టిఎంసిల నీటిని కేటాయిస్తూ జిఓలు ఇచ్చారు. జీడిపల్లి నుంచి 3.7 టిఎంసిలు బైరవానితిప్ప ప్రాజెక్ట్‌కు, కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని 114 చెరువులకు నీళ్లివ్వాలి. ఆ పనులు మొదలు పెట్టారు. అలాగే జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యాంకు నీళ్లు ఇస్తూ సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ, తోపుదుర్తి, ముట్టాల చెరువులకు నీళ్లివాలి. ఇందుకోసం 4.9 టిఎంసిలు అవసరం. అలాగే పుట్టపర్తి నియోజకవర్గంలోని 133 చెరువులకు నీళ్లివ్వాలి. కియా ఫ్యాక్టరీకి, ఓర్వకల్లు ఇండస్ట్రీస్‌కు నీళ్లువివ్వాలి. ఈ విధంగా 23 టీఎంసీలు అదనంగా అవసరమయ్యాయి. 20 టిఎంసిలు చెరువులకు, 40 టిఎంసిలు 6 లక్షల ఆయకట్టుకు, మరో మూడు టిఎంసిలు ఈ కొత్త స్కీమ్‌ల కోసం అవసరం. వీటి దృష్ట్యా జగన్‌మోహన్‌రెడ్డి 63 టిఎంసిలకు పెంచుతూ చివరి ఆయకట్టు అయిన కడప, చిత్తూరు జిల్లాలకు నేరుగా గండికోట నుంచి గాలేరు%-%నగరి ద్వారా లిఫ్ట్‌కాలువను ఏర్పాటు చేస్తూ 20 టిఎంసిలు తీసుకెళ్లేందుకు అవకాశం కల్పిస్తూ దాదాపు 2 వేల కోట్లు ఖర్చు చేశారు. అవసరాల దృష్ట్యా జగనన్న 40 టిఎంసీల హంద్రినివాను 83 టిఎంసిలుగా మార్చారన్నారు చంద్రబాబుకు నిధులు మారితే చాలు నీళ్లు అవసరం లేదు. అమరావతి ప్రాంతంలో
ఈ ఐదేళ్లలో 2 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టాలి అన్నదే ఆయన లక్ష్యమన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఈ కాలువ భవిష్యత్తులో వెడల్పు కాకూడదని కాంక్రిట్ లైనింగ్ వేస్తున్నారు అని అన్నారు. అనేక దఫాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. హెచ్చరించాం అయినా పట్టించుకోలేదు. ఈ కాలువలో నీళ్లు పారుతుంటూ దిగువన 10 కిలోమీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగి రైతులు పంటలు పెట్టుకునే అవకాశం ఉండేది. పాత బోర్లన్నీ రీచార్జ్ అయ్యేవి. రాజశేఖర్‌రెడ్డి పుణ్యాన హార్టికల్చర్ హబ్‌గా మారింది. అయితే ఈరోజు కాంక్రీట్ లైనింగ్ వేస్తుండడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోనున్నాయి. రైతుల చేతుల్లో చిప్పలు పెట్టేలా వ్యవహరిస్తున్నారు. మీవల్ల మా జిల్లాలో మళ్లీ కరువుచాయలు అలుముకుంటున్నాయి. రాయలసీమ ప్రాంత రైతులను చంద్రబాబు అంటరానివారిగచూస్తున్నారు. కాలువలో కాంక్రిట్ లైనింగ్ పనులను అడ్డుకునేందుకు ధర్నాలు చేయాలని చూసినా, గ్రామాల్లో రచ్చబండలు పెట్టేప్రయత్నం చేసినా పోలీసులు అడ్డుకున్నారు. పాదయాత్రలు చేస్తామన్నా పోలీసులు అనుమతించలేదు. ఎక్కడికక్కడే నిర్బంధిస్తున్నారు. మమ్మల్ని నక్సలైట్లుగా భావిస్తున్నారేమో. రైతులంటే నక్సలైట్లు అనుకుంటున్నారా?. హంద్రినివా రెండో ప్యాకేజీ పనుల్లో మిగులుగా ఉన్న 9 కోట్ల పనులకు అప్పట్లో సిఎం రమేష్, అమిలినేని సురేంద్ర కంపెనీలు 90 కోట్లు బిల్లులు చేసుకున్నాయి. ప్యాకేజీ%-%3లో 45 కోట్ల పనులను 105 కోట్లు బిల్లులు చేసుకున్నారు. రైతుల శవాలమీద చిల్లర వేరుకోవాలని చూస్తున్నారని అన్నారు . అనంతరం ఈనెల 9న తోపుదుర్తి గ్రామంలో వేలాదిమంది రైతులతో దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు.

# జనంతో జనసేన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 2 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం, జనసేన సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి గారి ఆదేశాల మేరకు నందిగామలోని సోమవారం నిర్వహించిన జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యల్ని తెలియచేశారు. గత కొన్నిరోజులుగా నందిగామ నియోజకవర్గ ప్రధాన కార్యాలయం వివిధ ప్రాతంలో ఉన్న ప్రజాసమస్యలు వినతుల రూపంలో స్వీకరించడం జరిగింది. ముఖ్యంగా తాగునీరు,డ్రైనేజి సమస్యలు ,భూ సమస్యలు,పెన్షన్లు వంటివి ఎక్కువగా వచ్చాయి. త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సోమవారం నిర్వహించిన జనంతో జనసేన కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల వెంకట్ గారు,కొమ్మవరపు స్వామి గారు,అడవిరావులపాడు జనసేన నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్లు గారు ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు.

# జేఈఈ అడ్వాన్స్డ్.. నారాయణ ప్రభంజనం



**కర్నూలు ప్రతినిధి జూన్ 02(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు ఎన్‌టిఏ వారు విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలలో మరోసారి కర్నూలు నారాయణ ప్రభంజనం సృష్టించింది. కర్నూలు నారాయణ కళాశాల నుండి వివిధ క్యాటగిరిలో కె. జీవన్ కుమార్ 143 ర్యాంకు, పి. జశ్వంత్ నాయక్ 174 ర్యాంకు, టి. మిథున్ సాయి కుమార్ 1221 ర్యాంకు, ఎ. మణిదీప్ 1817 ర్యాంకు, యస్. సాయి మానస్ గౌడ్ 2893 ర్యాంకు, చరణ్ కుమార్ 3433 ర్యాంకు, వై. సాహితి 3364 ర్యాంకులు వచ్చాయి. 500 లోపు ఇద్దరు, 2,000 లోపు నలుగురు, 5,000 లోపు 9 మందికి ర్యాంకులు వచ్చాయి. ఇలా చాలా ర్యాంకులను కైవసం చేసుకొనడంలో నారాయణ విద్యాసంస్థలు మరోసారి విజయకేతనాన్ని చాటారు. అలాగే ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో కె. జీవన్ కుమార్ 889 ర్యాంకు, టి. మిథున్ సాయి కుమార్ 6015 ర్యాంకు, సాయి శ్రుతి 6124 ర్యాంకు, కె. సాయి భాస్కర్ 9298, ఎన్ హర్షిత 12007 ర్యాంకు, యస్. సాయి మానస్ గౌడ్ 12176 ర్యాంకు, చరణ్ కుమార్ 13982 ర్యాంకు, శివ ధనుష్ 15051 ర్యాంకు, పి. జశ్వంత్ నాయక్ 19411 ర్యాంకు, వై. సాహితి 23517 ర్యాంకు, శాంత జోన్స్ 25965 ర్యాంకు, ముస్తఖిమ్ 27197 ర్యాంకు, ఆల్ ఇండియా ర్యాంకులు వచ్చాయి. ఓపెన్ కేటగిరిలో 5000 లోపు ఒక్కరు, 10,000 లోపు 4 మంది, 20,000 లోపు 9 మంది, 25,000 లోపు 10 మందికి వచ్చాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డి.జి.ఎమ్. టి.గోవర్ధన్ రెడ్డి, డీన్ వేణు గోపాల్ రెడ్డి ప్రిన్సిపల్స్ విజయ మోహన్, వెంకట రాముడు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి




**బనగానపల్లె జూన్ 2 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లె మండలం పలుకురు గ్రామము ట్రాక్టర్ ప్రమాదంలో చాకలి నాగేష్ (28) యువకుడు మృతి చెందాడుబుగ్గానపల్లి గ్రామానికి చెందిన మృతుడు నాపరాళ్లను ట్రాక్టర్ వేసుకొని బేతంచర్లకు వెళ్తుండగా ఎదురుగా ద్విచక్రవాహనం అడ్డురావడంతో డ్రైవర్ తప్పించబోయి ట్రాక్టర్ ప్రమాదానికి గురైంది ట్రాక్టర్ బోల్తా పడటంతో ట్రాలీపై కూర్చున్న నాగేష్ కిందపడ్డాడు మృతుడిపై నాపరాళ్లు పడటంతో బలమైన గాయాలై మృతి చెందాడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ఏరియా ఆసుపత్రి కి తరలించారు. ఎస్సై వెంకటసుబ్బయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్త చేస్తున్నారుద

# నీటి సరఫరాకు అంతరాయం : ఈఓ సతీష్

**బనగానపల్లె జూన్ 2 రిపబ్లిక్ న్యూస్**



బనగానపల్లె పట్టణంలోని భానుముక్కల వాసులకు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు.రేపు అనగా 03-06-2025 వ తేదిన గర్ల్స్ హై స్కూల్ వద్ద ఉన్నటువంటి గ్రామ పంచాయతీ సంపు శుభ్రము చేయడము జరుగును. రాంభూపాల్ నగర్, తెలుగు పేట, ఎస్టి అర్బన్ కాలనీ, వడ్డేపేట, నాలుగు స్తంభాల వీధి, అమ్మవారి శాల ఏరియా, నాయక్ వాడి మసీద్ ఏరియా కాలనీ వాసులకు ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రము 7.00 గంటల వరకు నీటి సరఫారా నిలిపివేయబడును. 8 గంటల తరువాత యదావిధిగా నీటి సరఫారా జరుగును.

# మరణించిన కార్యకర్తల కుటుంబాలకు పరిహారం అందజేత జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు



**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం అర్బన్ జూన్ 2 :**
జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సోమవారం కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్సీ నాగబాబుతో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ కలిసి ఉమ్మడి అనంతపురము జిల్లాలో ప్రమాదవశాత్తు మరణించిన జనసేన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచారు. హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలంలోని క్రియాశీలిక కార్యకర్త మొరంపల్లి శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు, కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం గందోడువారిపల్లి కి చెందిన క్రియాశీలక కార్యకర్త సిమ్మల నరేష్ కుటుంబ సభ్యులు ఒక్కొక్క కుటుంబానికి రూ. 5,00,000 లక్షలు, చొప్పున పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు మాట్లాడుతూ కష్టకాలంలో కార్యకర్తలను ఆదుకోవడానికి ఎప్పుడూ పార్టీ ముందుంటుందన్నారు. ఆవేదన రగల్చిన ఆలోచన నుంచి పుట్టిందే ప్రమాద బీమా అన్నారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకున్న స్ఫూర్తితో ప్రతి కార్యకర్తకు బాసటగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్, హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి

### పెండింగ్లో ఉన్న మెస్,కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి

### బీసీ వెల్ఫేర్ సూపర్డెంట్ నాగరత్నమ్మకి వినతి పత్రం అందజేత

### ఏఐఎస్ఎఫ్ కార్యదర్శులు మంజునాథ్,ఉమా మహేష్

**రిపబ్లిక్ న్యూస్,అనంతపురం అర్బన్ జూన్ 2 :**
నగరంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం బిసి వెల్ఫేర్ సూపర్డెంట్ నాగరత్నమ్మకి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి




మంజునాథ్ ఉమా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసత గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శిథిలావస్థలోకి చేరిన వసతి భవనాలను నూతన భవనాలుగా నిర్మించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు సకాలంలో ట్రంకు పెట్టలు పుస్తకాలు దుస్తులు దోమతెరలు అందజేయాలని తెలిపారు. నగరంలో పేద మధ్య తరగతికి చెందిన విద్యార్థులు అనేకమంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న తరుణంలో విద్యార్థులకు రెండు హాస్టల్స్ మాత్రమే ఉన్నాయి. ఉన్న రెండు హాస్టల్స్ సరిపోక అనేకమంది బయట ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు నగరంలో నూతనంగా ప్రభుత్వ బీసీ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి నాని,నగర సహాయ కార్యదర్శి సమీర్ ,నాయకులు తరుణ్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు.





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 2 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మండవ కృష్ణ కుమారి, మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు. మరియు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నియోజకవర్గ సభ్యులు ప్రకాష్ నందిరాజు కల్పన తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మనవరాలి పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న ఎం ఎల్ ఏ సౌమ్యగారు గారు.





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 2 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం రైతు బజార్ అన్నా క్యాంటీన్ నందు సోమవారం నాడు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డెల్లి సాంబశివరావు గారి మనమరాలి పుట్టినరోజు వేడుకలలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మండవ కృష్ణ కుమారి, మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు.

## ఫార్మర్స్ ఫౌండేషన్ వారి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేసౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 2 (రిపబ్లిక్ న్యూస్)**

సోమవారం నాడు నందిగామ పట్టణం గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు ఫార్మర్స్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, హాస్పిటల్ సిబ్బంది మరియు కూటమి నేతలతో కలిసి ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు.

## తెలుగుదేశం పార్టీ పట్టణ సీనియర్ నాయకుడు గొప్పు పూర్ణ గారి పుట్టినరోజు వేడుక.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 2 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పట్టణ సీనియర్ నాయకుడు గొప్పు పూర్ణ గారి పుట్టినరోజు వేడుకలలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మండవ కృష్ణ కుమారి, మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య

## ప్రజా సంక్షేమం కూటమి బాధ్యత.

**పేద ప్రజలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిది.**

**ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య**









**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 2 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్యెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు నందిగామ నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు 14లక్షల 19 వేల 958 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతతో కలిసి లబ్ధిదారులకు అందజేయడం చేయడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల అవసరార్ధం కార్పొరేట్ స్థాయిలో వైద్య అందించడం కూటమి ప్రభుత్వంలో జరుగుతున్నదని తెలియజేసారు. రాష్ట్రము లోటు బడ్జెట్లో ఉన్న సంక్షేమం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నది కూటమి ప్రభుత్వం అని ప్రజారంజక పాలనలో ప్రజలు సుభిక్షంగా రాష్ట్ర ప్రజలు ఉన్నారని తంగిరాల సౌమ్య అన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తా..

### జాయింట్ కలెక్టర్‌గా ఎస్.ఇలక్కియ బాధ్యతల స్వీకరణ.



**ఎన్టీఆర్ జిల్లా మరియు కృష్ణా జిల్లా ప్రతినిధి, జూన్ 2 (రిపబ్లిక్ న్యూస్)**

కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు చాలా ఆనందంగా ఉందని.. జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులతో కలిసి కృషిచేస్తానని నూతన జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.ఎస్.ఇలక్కియ సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇలక్కియ మాట్లాడుతూ శూన్య పేదరికంతో పాటు స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించనున్నట్లు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలో రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్‌గా, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసినట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇలక్కియ.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.నూతన జాయింట్ కలెక్టర్‌కు విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన శ్రీ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ గారి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్యగారు.



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 2 (రిపబ్లిక్ న్యూస్)**

తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు సోమవారంనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన శ్రీ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ గారి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని కొత్తపల్లి శామ్యూల్ జవహర్ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు. కార్యక్రమంలో వివిధ హోదాల ఎస్సీ సెల్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం సెల్వ రాజు కు ఆర్థిక సాయం చేసిన టిడిపి విస్తరణ కమిటీ విభాగ సభ్యులు కన్నన్

**కుప్పం నియోజకవర్గం ప్రతినిధి( రిపబ్లిక్ న్యూస్,) జూన్ 2**



కుప్పం మండలం నాయనూరు పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన సెల్వ రాజు అనారోగ్యంతో బాధపడుతూ కుప్పం పి ఇ ఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా వైద్యులు సూచించారు. సమాచారం అందుకున్న కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ ఆసుపత్రికి చేరుకొని బాధితుల్ని పరామర్శించడంతోపాటు బాధితున్ని తిరుపతి తీసుకెళ్లడానికి అంబులెన్స్ ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సెల్వ రాజు కుమారుడి చేతికి ఇవ్వడం జరిగింది.

## జనసేన పార్టీ 101 మంది కార్యకర్తలకు

## రూ.5.05 కోట్లు ప్రమాద భీమా చెక్కులు







**ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్)**దజనసేన పార్టీ 101 మందికి రూ. 5.05 కోట్లు ప్రమాద బీమా చెక్కులు అందజేశాం.కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా వివిధ ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులను చూసి మాట్లాడలేని సందర్భం శ్రీ పవన్ కళ్యాణ్ గారు కార్యకర్తల బాగు కోసమే ప్రథమంగా ఆలోచిస్తారుక్రియాశీలక సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ కె.నాగబాబు గారు

## (పాడా) కార్యాలయంలో పీజీఆర్ఎస్ఎస్ కార్యక్రమం



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్ )**

పిఠాపురం ఏరియా డవలప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో పాడా ఏపీడీ వసంత మాధవి పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పాడా ఏపీడీ వసంత మాధవి మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 36 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ -4, మునిసిపాలిటీ-8, పిఆర్ - 4, డీఆర్డీఏ - 3 ,ఇతరములు -17 వచ్చాయని ఆమె తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం కమిషనర్ కనకారావు, తహసీల్దార్ గోపాల కృష్ణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డా. చంద్ర శేఖర్ కుఅత్యుత్తమ అవార్డు..



**కర్నూలు ప్రతినిధి జూన్ 02 (రిపబ్లిక్ న్యూస్ )**

డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్, కర్నూలు వాసి, సీనియర్ కార్డియాలజిస్ట్ డా. చంద్ర శేఖర్‌కు అత్యుత్తమ పురస్కారం వరించింది. వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించి రాష్ట్ర స్థాయిలో ప్రజల మన్ననలు పొందిన వీసీ డా. చంద్ర శేఖర్ కు లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మక ఛాంపియన్ ఆఫ్ చేంజ్ అవార్డు అందుకున్నారు. ఆదివారం కలకత్తాలోని ఐటీసీ రాయల్ బెంగాల్ హోటల్ లో నిర్వహించిన కార్యక్రమంలో డా. చంద్ర శేఖర్ కు అవార్డు అందజేశారు. దేశంలోని 13 మంది ఈ అవార్డుకు ఎంపిక కాగా అందులో డా. చంద్ర శేఖర్ ఉండటం గర్వించదగ్గ విషయమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ చిట్టి నర్సమ్మ తెలిపారు.

## విజయవాడ నగర పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు సుజనా చౌదరి పుట్టినరోజు శుభాకాంక్షలు...



**ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, (రిపబ్లిక్ న్యూస్)**

బిజెపి రాష్ట్ర నాయకులు, విజయవాడ నగర పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు వై. సుజనా చౌదరి పుట్టినరోజు సందర్భంగా నేడు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసిన ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.ర

## సీఎం నియోజవర్గంలో మహిళలపై టిడిపి నేతలు దాడి





**కుప్పం(రిపబ్లిక్ న్యూస్) జూన్ 2**

కుప్పంలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి బలవంతంగా భూచేకరణ శాంతిపురంమండలం మఠం పంచాయతీ పరిధిలో వెంకటేశ్వర పురం లో మహిళలపై దాడి చేసిన టిడిపి నేత సల్లాపురి అతని అనుచరులు మీద పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధ్యతరాలు వారి మీద పోలీసులు కేసు నమోదు చేసి బాధ్యతరాలకు న్యాయం చేయాలని కోరుకుంటున్న బాధ్యతరాలు

# తిరువూరు చైర్మన్ పీఠం టీడీపీ దే

**ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి, జూన్ 2 (రిపబ్లిక్ న్యూస్)**

అందరూ అనుకున్నట్లే తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ పదవిని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. ఎంతో ఉత్కంఠత, ఎన్నో మలుపులు తిరిగిన చైర్మన్ ఎన్నికను గట్టి బందోబస్తు మధ్య సోమవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ తరపున చైర్మన్ గా 1వ వార్డు కౌన్సిలర్ కొలికపోగు నిర్మల ను బలపరుస్తూ 11 మంది కౌన్సిలర్లు మద్దతు తెలుపగా, వైసీపీ తరపున 15వ వార్డు ప్రసాద్కు అనుకూలంగా 9 ఓట్లు నమోదు అయ్యాయి. దీంతో అత్యధిక కౌన్సిలర్ల ఓటింగ్ పొందిన నిర్మలను చైర్ పర్సన్ గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తిరువూరు ఆర్డీవో మాధురి ప్రకటించారు. నాయకులు అధికారులు సమక్షంలో ఆమెకు చైర్పర్సన్ గా నియామక పత్రాన్ని అందజేశారు

**ప్రశాంతంగా ఓటింగ్**

ఇప్పటికే రెండుసార్లు కోరం లేక వాయిదా పడుతూ వస్తున్న తిరువూరు మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నిక ఆదివారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. గడిచిన రెండుసార్లు జరిగిన ఎన్నికల సందర్భంగా కార్యాలయ పరిధిలో ఉద్రిక్త వాతావరణం నెలకొనడం, తెలుగుదేశం



వైసీపీ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం, వాదోపవాదనలు, తోపులాటలతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రెండోసారి నిర్వహించిన ఎన్నికల్లో వైసిపి కౌన్సిలర్లు ఎన్నికకు హాజరు కాకపోవడంతో వాయిదా పడింది. ఈ నేపథ్యంలో మూడోసారి జూన్ రెండవ తేదీన ఎన్నిక నిర్వహించాలంటూరాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహిని అధికారిక ఉత్తరులతో అధికారులు ఎన్నికను నిర్వహించారు. మొత్తం 20 వార్డులు, తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు ఎక్స్ అఫీషియల్ ఓటుతో 21 ఓట్లలో 11 టిడిపికి అనుకూలంగా, 9 వైసిపి కనుకూలంగా ఉండగా, మరో వైసిపి వార్డు కౌన్సిలర్ అమెరికాలో ఉండడంతో హాజరు కాలేకపోయారు. చేతులు ఎత్తి చైర్మన్ ఎన్నుకునే ప్రక్రియలో భాగంగా 11 మంది నిర్మలకు అనుకూలంగా చేతులెత్తగా, మోదుగ ప్రసాద్ కి అనుకూలంగా 9 మంది వైసీపీ కౌన్సిలర్లు ఓటు వేయడంతో నిర్మల ను చైర్పర్సన్ గా ఎంపిక చేస్తూ రిటర్నింగ్ అధికారి నిర్ణయం తీసుకున్నారు.

**పటిష్ట బందోబస్తు**

తిరువూరు నగర పంచాయతీ చైర్పర్సన్ ఎన్నిక సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలతో పాటు మున్సిపల్ కార్యాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నిక జరిగే కార్యాలయ ప్రాంతంలో 144వ సెక్షన్ విధించిన పోలీసులు ఎన్నిక బందోబస్తు కోసం 20 మంది పోలీసులు పాల్గొన్నారు. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఎన్నికకు హాజరయ్యా కౌన్సిలర్లకు అవసరమైన సెక్యూరిటీని కల్పించారు. ఎన్నిక జరిగే ప్రాంతంలోకి కౌన్సిలర్లకు తప్ప మరి ఎవరికి ప్రవేశం లేకుండా భారీ కేట్లను ఏర్పాటు